నవతెలంగాణ

వరంగల్

1

సోమవారం నవంబర్ 25, 2024

హామీలు అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

- మంత్రి తుమ్మలకు మోర్తాల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలుపరిచి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ సభల పేరుతో ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని, రైతులకు ఇచ్చిన హామీలలో ముఖ్యమైన రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ కేవలం 23లక్షల మంది రైతులకు రూ.18వేల కోట్లు మాత్రమే చెల్లించినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయన్నారు. రుణమాఫీ కానీ రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీని వెంటనే చేసి, కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. సీసీఐ నిబంధనలను సడలించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించిన పత్తి రైతులకు క్వింటాకు రూ. వెయ్యి బోనస్ గా ఇవ్వాలన్నారు.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్టు చందర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జెండా రాకేష్, కౌడగాని నరసింగరావు పాల్గొన్నారు.



కోర్టులో ఈ సేవా కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నర్సంపేట

వరంగల్ జిల్లా నర్సంపేట కోర్టులో 'ఈ-సేవా కేంద్రం' ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీ.నరసింహ రావు, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే వీడియో లింకేజ్ ద్వారా ప్రారంభించారు. ఈ-సేవా కేంద్రం ప్రారంభోత్సవంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ.నిర్మలా గీతాంబ, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, న్యాయమూర్తి కే.చండీశ్వరీ దేవి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి, కార్యదర్శి సిలువరు కిరణ్ కుమార్, ఏజీపీ లు కే.సంజయ్ కుమార్, బీ. శివ, న్యాయవాదులు కొమ్ము రమేష్ యాదవ్, మోటూరి రవి, నారగోని రమేష్, ఠాకూర్ సునీత, బొట్ల పవన్, నాగుల రమేష్, శంసాని అశోక్ కుమార్ , కందికట్ల వీరేష్, స్రవంతి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. తదుపరి మహిళా కారాగారాన్ని న్యాయమూర్తులు సందర్శించి అక్కడి మహిళా ఖైదీలతో ముచ్చటించారు. ఖైదీల ఆరోగ్యవ్యక్తిగత పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఉచిత న్యాయ సలహాలు సూచనల కొరకు న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించాలని సూచించారు.



జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ఉన్న సైనిక్ స్కూల్ నుండి అండర్-19, అండర్-17విభాగాలకు ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. పి. సంజయ్ తైక్వాండో పోటీలలో, మరొక విద్యార్థి పి. విగ్నేష్ వరుణ్ కోకోలో అండర్-17 విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పి.సంజయ్ సంగారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని 17డిసెంబర్ నుంచి మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విగ్నేష్‌వరుణ్ వికారాబాద్‌లో జరిగిన ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి 5డిసెంబర్ నుంచి ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన ఇరువురి విద్యార్థులను కళాశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-నెక్కొండ

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని, ప్రజా సమస్యలను గాలికొదిలి రాజకీయాలు చేస్తున్నారని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) ఏరియా కమిటీలో మొగులోజు శారద అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేస్తు, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యవస్థకు అప్పగించి ప్రజలను తాకట్టు పెట్టి మోసం చేస్తున్నారన్నారు.తక్షణమే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ పార్టీ ఏరియా కార్యదర్శి నమిండ్ల స్వామి, మధుకర్, భూపాల్‌రెడ్డి, నరేష్, రవి, యాకోబ్, రమేష్, జనార్ధన్ పాల్గొన్నారు.



పాఠశాలకు దారి విరాళం

దాతకు సన్మానం

నవతెలంగాణ-వర్ధన్నపేట



మండలంలోని కట్ర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు దారి లేకపోవడంతో కట్ర్యాల-కొత్తపెల్లి రహదారి కోసం నాంపల్లి మల్లేశం తల్లిదండ్రులు వెంకటమ్మ-వీరమల్లు జ్ఞాపకార్థం భూమిని విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ ప్రత్యేక అధికారి, వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్ భూదాత మల్లేషంను శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయసాగర్ మాట్లాడుతూ. పాఠశాలకు దారి ఇవ్వడం గొప్ప విషయమని, ఇంకా గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి వారి సహకారాన్ని అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, దేవాలయం చైర్మన్ కట్ట వెంకటయ్య, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి, నాంపల్లి రవీందర్, బండారి సతీష్,ఎండి అక్బర్, దొమ్మటి రాము, ముత్యాల కొమ్మలు , మహిళా నాయకురాలు తీగల సునీత,బీఆర్ఎస్ నాయకులు తీగల సమ్మయ్య, బైరి కుమారస్వామి, గుజ్జ రవీందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

తహసీల్దార్ టి.వెంకటస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల, మండలంలోని తురుకల సోమారంలోని గిరిజన బాలికల కళాశాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో గల మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. భోజన సదుపాయాలు సక్రమంగా వున్నాయా లేదా అని పరిశీలన చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి వారితో మాట్లాడుతూ ప్రతీఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.



దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్



తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అటవీ పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హైద రాబాద్ నుండి వరంగల్‌కు వచ్చిన దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆదివారం అయ్యప్ప భక్త సేవా శ్రమ వ్యవస్థాపకులు టీఆర్ బాలసుబ్రహ్మణ్యశర్మ, నిర్వా హకులు గణపతిశర్మ శాలువాతో సన్మానించారు. అయ్యప్ప దేవాలయంలో డిసెంబర్ 11న జరిగే పడిపూజ కార్యక్రమానికి తప్పకుండా రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ తప్పకుండా హాజరు అవుతానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథిని సునీత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రఘు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్నే కొనుగోలు కేంద్రాలకు పంపాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

నాణ్యమైన వరి ధాన్యాన్నే కొనుగోలు కేంద్రాలకు పంపాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధతో కలిసి గీసుగొండ మండల కేంద్రంలో పాకనాటి సురేష్ వ్యవసాయ క్షేత్రంలో కంబైన్డ్ హార్వెస్టర్‌తో కోస్తున్న వరి పంటను పరిశీలించారు. హార్వెస్టర్ ద్వారానే రైతులు వరికోతలు చేస్తున్నందున హార్వెస్టర్ బ్లోయర్ స్పీడ్ 18-20 ఆర్‌పీఎం ఉండేలా వాటి యజమానులు చూసుకుంటే తాలు, చెత్త రాకుండా నాణ్యమైన వడ్లు వస్తాయని తెలిపారు. తద్వార రైతులకు మంచి ధర రూ.2830 వస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ఒకేసారి రాకుండా ఒక క్రమ పద్ధతి పాటిచాలని, పీపీసీ నిర్వాహకులు ప్యాడీ క్లీనర్లతో శుభ్రపరిచిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించేలా రైతులు, ఏఈఓలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం పీ ఏసీఎస్ , గీసుగొండ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాట్లను పరిశీలించారు.పత్తి తీస్తున్న రైతులతో మాట్లా డారు. తేమశాతం 8-12 ఉన్న ప్రత్తిని లూజ్ గా మార్కెట్ కు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం పక్కనే ఉన్న బంతి, మునగ తోటలను కూడా పరిశీ లించారు. రైతులు కూరగాయల తోటలు పండిస్తే తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు. దగ్గరలోనే వరంగల్ నగరం ఉన్నందున డిమాండ్‌ను బట్టి కూరగాయల సాగు చేపట్టాలన్నారు. రైతులు ఎప్పుడూ ఒకే రకమైన పంటలు పండించడం కాకుండా విభిన్న పంటల సాగు చేస్తే నేల సారవంతమవుతుందని సూచించారు. కలెక్టర్ వెంట, స్థానిక వ్యవసాయ అధికారి పీ హరిప్రసాద్ బాబు, వ్యవసాయ విస్తరణాధికారి ఎం.కావ్య, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కె. ప్రదీప్ పాల్గొన్నారు.



మతోన్మాద ప్రజా విచ్చిన్నకర విధానాలను ఎండగట్టాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి

సీహెచ్ రంగయ్య

నవతెలంగాణ-వరంగల్

దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద ప్రజా ప్రజా విచ్ఛిన్నకర విధానాలను ప్రజలంతా ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం రామన్నపేట రఘునాథ్ కాలనీ సీపీఐ (ఎం) కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా ఆరూరి కుమార్ రంగరాజు విజయ ఎండీ అలం అధ్యక్షతన, ముఖ్య అతిథిగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ మతోన్మాదం విచ్చినకర విధానాలు కుట్రలు చేస్తుందని, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెడుతూ ప్రజలపై అనేక భారాలు మోపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు సీనియర్ నాయకులు వీరస్వామి జెండావిష్కరించగా ఇటీవల కాలంలో మరణించిన వారికి సంతాపం తెలుపుతూ జోహార్లు అర్పించారు. అనంతరం రామన్నపేట ఏరియా కార్యదర్శి సింగారపు బాబు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ అనంతరం రామన్నపేట ఏరియా, కరీమాబాద్ ఏరియా కమిటీలను ఒకే కమిటీగా ప్రకటిస్తూ 21 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకొన్నారు. నూతన కార్యదర్శిగా సింగారపు బాబు మరోసారి ఏరియా కార్యదర్శిగా ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో చెవుల శ్రీనివాస్, శివ కొల్లోజు రమేష్, దామర శ్రీనివాస్, కందుకూరి రమేష్, సొరం ఆనందం, ధర్పల్లి కుమారస్వామి, సింగారపు కష్ణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ గారు.. జర దారి సమస్యను పరిష్కరించడి

దారి ఆక్రమణతో..

కెనాల్ కట్టపై వెళ్తూ రైతుల ఇబ్బందులు

ఎన్నిసార్లు కలెక్టర్, అధికారులకు, చివరకు గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్నా పరిష్కారం కాని సమస్య

న్యాయం జరుగకపోవడంలో ఆంతర్యమేమిటని వెల్లువెత్తుతున్న విమర్శలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

రైతులు పంటలు కోసి అమ్ముకోవడానికి వెళ్లేందుకు దారి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చేను చేలక వద్దకు వెళ్లనిదే రైతులకు పూట గడవదు. ఇలాంటి పరిస్థితిలో మండలంలోని ల్యాబర్తిలో రైతులు చేలకు వెళ్లే రోడ్డు కబ్జాకు గురి కావడంతో 'నవతెలంగాణ' ఎదుట గ్రామస్తులు, రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో రైతులు గతంలో ఉన్న రోడ్డు ఓరైతు ఆక్రమించడంతో దారి లేక కెనాల్ కట్టపై నుండి నిత్యం వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు రైతులు వాపోయారు. ఈ విషయమై కలెక్టర్‌కు చెప్పుకున్నట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వ దారి యథేచ్ఛగా ఆక్రమణ జరిగిందని, దారి లేక కెనాల్ ఒడ్డే దిక్కు అయిందని, రోడ్డు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు గ్రీవెన్స్‌లో సైతం లిఖితపూర్వకంగా విన్నవించుకున్నట్టు తెలిపారు. వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో సైతం ఈ నెల 13న వినతిపత్రం సమర్పించుకున్నట్టు తెలిపారు. ఈ సమస్యను ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారి ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం కోకపోవడం, తమ రైతుల గోడు ప్రభుత్వ అధికారులు ప్రజాపాలనలో న్యాయం జరుగడం లేదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ దారి గుండా పంట చేలకు వెళ్లే రైతులతో పాటు డీసీ, తండా రాయపర్తి మీదుగా వెళ్లే వాహనదారులకు, ప్రయాణికులకు రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, కలెక్టర్ మేడమ్ జర స్పందించి రైతుల గోడు పట్టించుకోవాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు. లింకు రోడ్డు ఉన్నదారిని ఎర్రబెల్లి ప్రభాకర్‌రావు అనే రైతు కబ్జా చేశారని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా తమ ఇబ్బందులను గ్రహించి 'ప్రజారోడ్డు,ను ప్రభుత్వం కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

తెలంగాణ సాంస్కతిక సారథి

నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మహిళలను కోటీశ్వరులుగా చేయటమే ప్రభుత్వ ధ్యేయమని నెల్లుట్ల సుమన్ అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజపాలన కళాయాత్ర ఆదివారం మండలంలోని తిమ్మరాయినిపహాడ్, పాపయ్య పేట, భోజెర్వు గ్రామాలకు తెలంగాణ సాంస్కతిక సారధి ప్రజాపాలన కళాయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలనలో పల్లెపల్లెకు, గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్న రైతుల రుణాలు రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేసిందని, రైతును రాజును చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండ దండగా ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు తీసుకొచ్చి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేటువంటి యాంత్రికరణ పద్ధతులు తీసుకొచ్చిందని వివరించారు. స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కతిక సారధి నర్సంపేట టీం లీడర్ సుమన్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ న్యాయబద్ధంగా చేపట్టాలి

రంగయ్య చెరువు రిజర్వాయర్ విరమించుకోవాలి

లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దాస్‌రామ్ నాయక్

నవతెలంగాణ-నర్సంపేట

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ల వర్గీకరణ న్యాయబద్ధంగా చేపట్టాలని లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దాస్‌రామ్ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కాలేజీ సెమినార్ హాల్‌లో నిర్వహించిన మానవ హక్కుల వేదిక 10వ జిల్లా మహాసభలో లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దాస్‌రామ్ నాయక్ ముఖ్య వక్తగా మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్‌ల వర్గీకరణను న్యాయబద్ధంగా చేపట్టి అన్ని వర్గాలకు సమన్యాయం చేకూర్చాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉన్నదన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, విపక్షం ఉంది కానీ ప్రజాపక్షమే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాపక్షాన మాట్లాడే వారిని ప్రభుత్వాలు నయానో భయానో బెదిరించి తమ పక్షాల్లో చేర్చుకొని ప్రజలకు ఒక గొంతుక లేకుండా చేస్తున్నాయని విమర్శించారు. మరో వక్తగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజల కీలకమైన సమస్య అయినా రంగయ్య చెరువును రిజర్వాయర్ గా మార్చే ప్రక్రియను వెంటనే మానుకోవాలన్నారు. ముంపు బాధితుల పక్షాన గొంతు ఎత్తుతామన్నారు. రంగయ్య చెరువును రిజర్వాయర్‌గా మార్చే అవసరం లేదని ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రైతుల డిమాండ్ మేరకు ఆ ప్రాజెక్టును రద్దు పరచాలన్నారు. రంగయ్య చెరువు రిజర్వాయర్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు గూబ రాజు మాట్లాడుతూ ఎవరు కోరుకొని ఎవరికీ ఇష్టం లేని ఆ ప్రాజెక్టును ఎందుకు చేపడుతున్నారో అర్థమే కావటం లేదని వాపోయారు.

నిజానికి అక్కడ ఎక్కడా లేని విధంగా భూగర్భ జలాలు గరిష్టంగా ఉన్న ప్రాంతం అలాంటి ప్రాంతంలో ఒక చెరువును రిజర్వాయర్‌గా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.వెంటనే రంగయ్య చెరువును రిజర్వాయర్‌గా మార్చుకునే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సభలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పి జగదీశ్వర్, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ప్రసంగించారు. కిందటి రెండు దశాబ్దాలుగా అభివద్ధి అంటే రోడ్లను విస్తరించడం, అవసరం లేకపోయినా ప్రాజెక్టులను నిర్మించటం, ప్రైయివేటు సంస్థలకు బలవంతంగా ప్రజల నుంచి భూములను లాక్కొని కట్టబెట్టటమే అని నిర్వచిస్తూ ఉన్నటువంటి ఒక నియంతత్వ పరిపాలన విధానాన్ని చూస్తున్నామన్నారు.రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ దక్పోణంలో తిరిగి అభివద్ధి నమూనాను పునర్నిర్వచించాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేస్తూ ఉన్నదన్నారు. మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా 10వ మహాసభలకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అద్దునూరి యాదగిరి అధ్యక్షత వహించగా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, రాష్ట్ర కార్యదర్శి టీ.హరి కష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వీ. దిలీప్ కార్యదర్శులు జి పద్మజ, పీ. శ్రీనివాసు, సభ్యులు ఏ. శ్రీనివాస్, వీ.వెంకటనారాయణ, పొన్నాల రమేష్, కర్ణాటక, సమ్మయ్య, ఉయ్యాల సురేందర్,గణేష్, రంగయ్య చెరువు పోరాట కమిటీ నాయకులు ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు. ఈ మహాసభకు ముందు రంగయ్య చెరువు రిజర్వాయర్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, ప్రజలతో మానవ హక్కుల వేదిక నాయకులు నర్సంపేట అంగడి సెంటర్ నుండి సిద్ధార్థ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ చేపట్టారు. రంగయ్య చెరువు రిజర్వాయర్ ప్రాజెక్టును రద్దు పరచాలని పాలన చట్టబద్ధంగా సాగాలని హక్కుల ఉద్యమాలు వర్ధిల్లాలని నినదించారు.



ప్రహరీ నిర్మాణానికి నిధుల కేటాయింపు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని జామై మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిధులు కేటాయించారు. ఆదివారం మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాలునాయక్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఎమ్మెల్యే దొంతి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ముస్లిమ్ సోదరుల విజ్ఞప్తి మేరకు జల్లి గ్రామంలో ఉన్న మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే దొంతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఉపాధ్యక్షులు యాకూబ్‌పాషా, ప్రధాన కార్యదర్శి అంకూస్, కోశాధికారి యాకూబ్ పాషా, సహాయ కార్యదర్శి యాకూబ్, సభ్యులు ఇస్మాయిల్, నసీరోద్దిన్, సాహబెల్లి, రఫీ, విజేందర్, అంబాల రంజిత్, ఇరుకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- వంటల పోటీలో మండలానికి ప్రథమ స్థానం

నవతెలంగాణ-ఖానాపురం

విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి విద్యార్థులు తీసుకునే పౌష్టికాహారం ముఖ్య భూమిక పోషిస్తుందని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో వంటలు వండే వారికి గీసుకొండ మండలంలోని వంచన గిరి కస్తూరిబా పాఠశాలలో ఆదివారం వంటల పోటీలు నిర్వహించారు. వంటల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వండిన వంటలను రుచి చూసి అభినందించారు. వంటలలో పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా వంటల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. వంటల పోటీల కార్యక్రమంలో జిల్లాలోని 13మండలాలు పాల్గొనట్టు తెలిపారు. వంటల పోటీలలో మండలానికి చెందిన సుశీల ప్రథమ బహుమతి అందుకున్నట్లు వారు తెలిపారు. బహుమతులను అందుకున్న వారికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి నూతన కార్యవర్గం

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి నర్సంపేట పట్టణ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి, బైరి తిరుపతి రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చిక నరసయ్య గౌడ్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలి పారు. అధ్యక్షులుగా అప్పాల సుదర్శన్, ఉపాధ్యక్షులుగా మునిగాల సాయి కష్ణ రెడ్డి, దండిగ రమేష్, దొంగల సురేష్, ప్రధాన కార్యదర్శి మంచోజు కళ్యాణ రాముడు, కార్య దర్శులుగా వేల్పుల సురేష్, ఆకారపు చందర్, గాన్ లోజు భాస్కర్ దోనాల రవి, కోశాధికారి పెండ్యాల యాదగిరి, ప్రచార కార్యదర్శిగా మేడిద శ్రీనివాస్ దుగ్గిరాజు, ముఖ్య సలహాదారులు ఈసంపెల్లి కట్టయ్య, దార్ల చంద్రమ్మ, నాడెం ఇందిరమ్మ, కొమ్ము వీరస్వామి, గౌరవ అధ్యక్షులు, బోల్ల స్వామి పల్నాటి సాంబయ్య, రూపిక నర్సయ్య కార్యవర్గ సభ్యులుగా మిట్టపల్లి అంజయ్య, యూత్ అధ్యక్షులు మడ్లపెల్లి శ్రీనివాస్ మండల కుమారస్వామిగా ఏకగ్రీవంగా ఎన్నున్నట్లు ప్రకటించారు. 2001 సంవత్సరం నుండి ప్రారంభమైన టీఆర్ఎస్ ఉద్యమ నేత కేసీఆర్ అడుగుజాడల్లో నడిచి ఉద్యమంలో పాల్గొని ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని చివరికి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం అహర్నిశలు పని చేశామన్నారు. ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని డిమాండ్ చేశారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురుకల సోమారం పరిధిలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన చౌద సుధాకర్ తండ్రి చౌద లక్ష్మీ నరసయ్య ఇటీవల మరణించగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ దశదినకర్మలో పాల్గొని లక్ష్మీనరసయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సోమారం మాజీ ఎంపీటీసీ లావుడియా సరోజన లచ్చునాయక్, ఎస్.కె మహమ్మద్ అలీ, సీనియర్ నాయకులు చౌద రాఘవులు, మాజీ సర్పంచి రేణుక నాగయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్,బూత్ కన్వీనర్ మహేష్, బండి సాయిలు, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, నాయకులు వసంతరావు, అక్బర్‌పాషా, గోపాల్‌రావు, మందడపు భూషయ్య, బిచ్చ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లో రైతులకు బోనస్

సొసైటీల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని, ఇటీవల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం రైతుల ఖాతాలో బోనస్ను చెల్లించిందని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. మండలంలోని తోపనపల్లి, అలంకానిపేట గ్రామాలలో రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్‌రావుల హరీష్‌రెడ్డి, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. రైతులు తేమ, చెత్తాచెదారం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ప్రభుత్వం చెల్లించి రైతులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, రెడ్లవాడ వైస్ చైర్మన్ సంపత్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్లు ఆర్. మైపాల్ రెడ్డి బి. రమేష్, కొత్తపెల్లి రత్నం, సొసైటీ డైరెక్టర్లు కోరుకొండ యకయ్య, మదాసు సుధాకర్ మట్టే బాబు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సముద్రాల కనకయ్య గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంపల్లి శ్రావణ్, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



కొండా సురేఖను కలిసిన టీఎన్‌జీఓస్

నవతెలంగాణ-సుబేదారి

టీఎన్‌జీఓస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్‌జీఓస్ నేతలు తెలంగాణ అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ హనుమకొండ జిల్లాలో ముఖ్యమంత్రి సభ విజయవంతం అయిన సందర్భంగా మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా షరీఫ్,,శ్రీనివాస్, కేంద్ర సంఘం నేతలు శ్యాంసుందర్, కత్తి రమేష్, రామునాయక్, సారంగపాణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములకు మహాన్నదానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ వారి సేవలుఎంతో అభినందనీయం చిరస్మరణీయమని, ఈ సంస్థ ఎన్నో అద్భుతమైన సేవలు చేస్తుందని ఏబిఏపి నేషనల్ ప్రెసిడెంట్ కె,అయ్యప్పదాస్ అన్నారు. ఏబిఏపి సంస్థ చేస్తున్న అన్నదాన కార్యక్రమలు, వికలాంగుల వృద్ధుల వికాస కేంద్రాలలో అన్నదానలు పడి పూజాలు, మహా సంగమలు, రక్తదాన శిబిరలు, ఉత్తర నక్షత పడి పూజలతో పటు శబరిమల యాత్రలో ప్రమాదం గురైన వారికీ, మరణించిన వారికీ వెంటనే స్పందించి వారికీ ప్రత్యేక్షంగా సేవా చేయడం ఆర్థికంగా సహాయం చేయడంలో ఏబిఏపి సంస్థ ముందు నిలబడుతుంది. మరి ముఖ్యంగా వీరి అన్నదాన సేవలు 17ఏండ్ల నుంచి ఇప్పటి వరకు దూరప్రాంతాల నుండి శబరిమలకు వచ్చే భక్తుల కొరకు 40రోజుల పాటు మహా అన్నదాన కార్యక్రమాలు చేస్తూ వస్తుంది. ఎన్నో ఏండ్లుగా అన్నదాన మందిరం నిర్మాణం చేయాలనే తపనతో ఏబిఏపి ఉందని తెలిపారు.



18ఏళ్లు నిండిన వారిని ఓటర్‌గా నమోదు చేయాలి

తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ

నవతెలంగాణ-శాయంపేట

2025 జనవరి 1వరకు 18 ఏళ్లు నిండిన యువతి యువకులను ఓటర్‌గా నమోదు చేయాలని తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ బిఎల్ఓలకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని 42పోలింగ్ కేంద్రాల వద్ద కొత్త ఓటర్ నమోదు, ఓటర్ సవరణ కార్యక్రమాన్ని బిఎల్వోలు నిర్వహిస్తుండగా, ఆదివారం తహసిల్దార్ సందర్శించి పరిశీలించారు. బిఎల్వోలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్ల పైబడిన వారికి ఓటర్ నమోదుకు ఫారం-6, చనిపోయిన వారికి ఫారం- 7, చేర్పులు మార్పులు చేయాలనుకుంటే ఫారం-8 నింపి బిఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఓటర్ సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై రమేష్ ఖన్నా, ఏ ఆర్ ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు, జూనియర్ అసిస్టెంట్ శైలజ, తులసి మోహన్, రాజు, సత్యనారాయణ, బీఎల్ఓ లు పాల్గొన్నారు.



ఇషా గ్రామోత్సవాలలో శాయంపేట టీం ప్రథమ స్థానం

నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో శనివారం జరిగిన ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మహిళలకు త్రోబాల్ జిల్లాస్థాయి క్రీడలను నిర్వహించారు.ఈ క్రీడలలో 16 టీములు పాల్గొనగా శాయంపేట మహిళా టీం ప్రథమ స్థానంలో నిలిచింది. ఇషా ఫౌండేషన్ గౌరవ సభ్యులు డాక్టర్ రమాకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్, వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ నరెడ్ల శ్రీధర్, యాదిరెడ్డి, వాలంటీర్ శిరీషలు టీం కోచ్ సంధి కరిత, క్రీడాకారులకు ప్రశంసా పత్రాలను, నగదు పురస్కారాలను అందజేశారు. తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణీచంద్ర, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీలత, టీం కోచ్ కరితను అభినందించారు.



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

ఎంపిడిఓ శంకర్ నాయక్



నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని స్థానిక ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర ఉన్నత, గురుకుల పాఠశాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వంటలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం సకాలంలో అందించాలని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల వసతి గృహం వార్డెన్ హరిసింగ్, పంచాయతీ కార్యదర్శి రఘు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్టుబడులు కాదు.. అవగాహన ముఖ్యం

ప్రముఖ స్టాక్ మార్కెట్ నిపుణుడు కృష్ణ కైలాస్

స్టాక్ మార్కెట్లో పెట్టుబడులపై రెండ్రోజులు సెమినార్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్టాక్ మార్కెట్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని స్టాక్ మార్కెట్ నిపుణుడు కృష్ణ కైలాస్ తెలిపారు. హనుమ కొండలోని అశోకా హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో స్టాక్ మార్కెట్లో ఎలా ఇన్వెస్ట్మెంట్ చేయాలి, తద్వారా ఎలాంటి లాభాలు పొందవచ్చు అని అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ కైలాస్ మాట్లాడుతూ స్టాక్ మార్కెట్లో లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్మెంట్, ట్రైనింగ్ ఇస్తూ ఈ రెండింటిపైనే ఇన్వెస్టర్లకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. స్టాక్ మార్కెట్లో డబ్బు సంపాదించాలంటే ఉన్నత విద్యను కలిగి ఉండాలన్నారు. ఎడ్యుకేషన్, ఎక్స్పీరియన్స్, ఎక్సెస్ క్యాష్ ఎమోషనల్ బ్యాలెన్స్ మొదటి ప్రక్రియ అన్నారు. చిన్నచిన్న పట్టణాలలో సోషల్ మీడియాలో వీక్షించి తొందరగా డబ్బులు సంపాదించాలని ఆశతో పోగొట్టుకుంటున్నారు.ఈ ఉద్దేశంతో వరంగల్ నగరంలో అవగాహన కల్పించేందుకు వచ్చినట్టు పేర్కొన్నారు. బేసిక్స్ జీరో నుంచి హీరో వరకు స్టెప్ బై స్టెప్ ఎలా నేర్చుకోవాలి, స్టాక్ మార్కెట్లో ప్రధానంగా డబ్బులను ఎందుకు పోడగొట్టుకుంటున్నారంటే తప్పుడు సమాచారంతో అపరిచిత వ్యక్తుల మాయమాటలకు అవగాహన రాహిత్యంగా ఇన్వెస్ట్ చేస్తూ ట్రేడింగ్‌లో డబ్బులను పోగొట్టుకున్న వారి సంఖ్య గణనీయంగా ఉందన్నారు. సాధారణంగా మధ్యతరగతి కుటుంబాలకు ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ చేయాలనే దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన 10లక్షల మంది శిక్షణ పొంది అధిక లాభాలు ఆర్జించినట్లు పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్లో పొరపాటున కూడా టిప్స్‌ను బట్టి ఇన్వెస్ట్ చేయవద్దని, స్టాక్ మార్కెట్ పైన పూర్తిగా అవగాహన పెంచుకొని దానిలో నిష్ణాతులైన వారి దగ్గర శిక్షణ పొంది తద్వారా పెట్టుబడులు పెట్టి అధిక లాభాలు ఆర్జించవచ్చని సూచించారు.

ద్రోణగుట్ట లక్ష్మీనృసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హంటర్‌రోడ్డు శాయంపేటలోని ద్రోణగుట్ట శ్రీశ్రీశ్రీ త్రివేదాద్రి సంతోష లక్ష్మీనృసింహస్వామిని ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆలయ ఆవరణలో నిర్మించుకుంటున్న శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, సత్తు రమేష్, పున్నం చందర్, సత్తు సరేష్, పిండి రమేష్, ఆలయకర్త జిబిటి సత్యవతి, కనుకుంట్ల కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలి

హనుమకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, గురుకులాలు, కెజీబీవీలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థులకు అందించే భోజనంపై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాటా్లడారు. వివిధ శాఖల అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి పాఠశాలలు, హాస్టళు ,,ఆసుపత్రులు, తదితర అన్ని సంస్థల్లో ఆహారాన్ని అందించేందుకు ప్రమాణాలతో కూడిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. మినీ కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భోజనం అందించే ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలన్నారు. వంట పాత్రలు, వంట వండే ప్రాంతం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన పౌష్టికాహారంపై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. 107 అన్నిరకాల హాస్టల్స్ భోజనం





అందించే విధానాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా అధికారులతో ప్రతిరోజు పరిశీలించి నివేదికను అందజేయా లన్నారు. పాఠశాల, హాస్టల్స్‌లో భోజనం, తాగునీరు, పరిశుభ్రత, టాయిలెట్స్ నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని డీఈవో వాసంతిని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత హాస్టల్స్ ఉన్న పరిధిలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఎంపిడీవోలు, తహసీల్దార్లు వాటిని పర్య వేక్షించాలన్నారు. హాస్టల్స్ ను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పర్య వేక్షిం చాలని, అంగన్వాడీ కేంద్రాలను సంబంధిత సూపర్వైజర్లు, సంక్షేమ అధికారులు పర్య వేక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు హాస్టళ్లను జిల్లా అధికారులు తనిఖీ చేశారు. దీనిలో భాగంగా హను మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో ఉన్న వంట సామగ్రి తో పాటు వంటగదిని పరిశీలించారు. హనుమకొండలోని ఎస్సీ కాలేజీ బాయ్స్ హాస్టల్ ను జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అశోక్ కుమార్ తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత హనుమకొండ లోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల కళాశాలను తనిఖీ చేశారు. ఎస్సీ కార్పోరేషన్ ఈడి బాలరాజు ఒగ్లాపూర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, పరకాల లోని ఎస్సీ బాలికల పాఠశాల కళాశాల, హనుమకొండలోని మైనారిటీ బాలుర పాఠశాల కళాశాలలను తనిఖీ చేశారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మల్లయ్య వేలేరు మండలంలోని కేజీబీవీ పాఠశాల కళాశాలను తనిఖీ చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీలత కాజీపేట లోని బీసీ బాయ్స్ హాస్టల్ తో పాటు హనుమకొండ లోని బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, బీసీ వెల్ఫేర్ డీడీ రాం రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, గురుకులాలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిలో పూర్తి చేస్తున్నాం

ట్విట్టర్ వేదిక జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో వెంట నిలబడిన ప్రతి ఒక్కరినికి సమయనుకూలంగా సమూచిత స్థానం కల్పిస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన ట్విట్టర్ ఎక్స్ వేదికగా నిర్వహించిన మీటింగ్ (స్పేస్)లో ముఖ్య అతిథిగా పాల్గొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో గడిచిన ఏడాది కాలంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమం పట్ల సుదీర్ఘంగా చర్చించారు.అక్రమంగా సంపాదించినా దన దాహంతో ప్రతిపక్షాలు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను ప్రక్కదోవ పట్టిస్తున్న విషయాన్నీ గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్‌ల ద్వారా



అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రికరిస్తూ ప్రజా ప్రభుత్వ ప్రతిష్టను దిగజారుస్తున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిపక్ష పార్టీల వైఖరిని సామాజిక మాధ్యమాల వేదికగా ఎప్పటికప్పుడు ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలనీ దిశనిర్దేశం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మహనగర అభివృద్ధికి గతంలో కంటే అధిక నిధులను కేటాయించిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని అభివద్ధి చేస్తున్న విషయాన్ని, ఇటీవలే ప్రకటించిన 4170,కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, 205కోట్లతో మామూనూరు విమానాశ్రయం ఏర్పాటుకు భూ సేకరణ,గ్రేటర్ వరంగల్ నగర అభివద్ధికి కేటాయించిన 180కోట్ల నిధులు, నూతన మున్సిపల్ భవనానికి 34కోట్లు, ఇన్నర్ రింగ్ రోడ్డుల కోసం కేటాయించి వరంగల్ నగరాన్ని కొత్త హంగులు దిద్దుకోవడం పట్ల ప్రజలకు ఇంస్టాగ్రామ్, పేస్ బుక్ ట్విట్టర్ ల ద్వారా ప్రచారం చేయాలనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు తన వెంట ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకి సముచిత స్థానం, గౌరవం దక్కేలా చూసుకుంటానని, ప్రతి ఒక్కరికి అవకాశం వచ్చేలా నా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని,సంయమనం పాటించాలని అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసుకోకుండా సంక్షేమ పథకాల అమలులలో దుర్వినియోగం చేస్తే ఎంతటి వారినైనా శిక్షించడంలో ఉపేక్షించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నాయకుల జోలికి ఎవరైనా వచ్చినా వారు ఎంతటి వారైనా చట్టరీత్యా శిక్షించేలా చర్యలు తీసుకుంటున్నాని భరోసా ఇచ్చారు.

భావితరాలకు రాజ్యాంగ స్ఫూర్తిని చాటుదాం

డీబీఎఫ్ నాయకులు చుంచు రాజేందర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏండ్లు అవు తున్న సందర్భంగా భారత రాజ్యాంగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి భావితరాలకు రాజ్యాంగ స్ఫూర్తిని చాటుదామని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారం నిర్వహించారు. నవంబర్ 26, 2024 నుండి జనవరి 26వరకు జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడనిరాకరించిన



మనుధర్మ శాస్త్రం స్థానంలో కులమత లింగ తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సమానంగా స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం, సౌభ్రాతత్వం, హక్కులు, ఆవకాశాలను భారత రాజ్యాంగం రూపంలో ప్రజలందరికీ సమాన ఆవకాశాలను మహనీయుడు భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించారని కొనియాడారు. ప్రస్తుతం మనువాదులు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని వారి కుట్రలను తిప్పి కొడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. 75ఎండ్ల భారత రాజ్యాంగంలో ఇప్పటికీ దళితుల పరిస్థితి అధ్వానంగ ఉందని, అర్హులకు ఫించన్స్, భూమి ఉపాధి హామీ సంబంధించిన సమస్యలు, ఇండ్లు లేక, కనీస వసతులు లేక ఆర్ధాకలితో అలమటిస్తున్నారని, ప్రతిదినం సమస్యలు అణగారిన కులాలను వెంటాడుతున్నాయని అన్నారు. ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయాస్తం పేరుతో అందించే పన్నెండు లక్షలరూపాయలను, ఇవ్వాలని ప్రతినెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామ నడి సెంటర్‌లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా మహిళా కార్యదర్శి బొౌతు రాధ, మహిళా నేతలు భాగ్య, శశికళ ,రేణుక, సంధ్య, సునీత, రజిత,రమ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

తలసేమియా బాధితులకు అండగా నిల్చిన క్రెడాయి సంస్థ

అభినందించిన ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భవన నిర్మాణాలతో పాటు సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రెడాయి సంస్థ సభ్యులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అభినందించారు. ఆదివారం హనుమకొండలోని కెయు రిలీయన్స్ కాంప్లెక్స్ ఆవరణలో వరంగల్ జిల్లా క్రెడాయి సంస్థ యూత్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి గ్రస్తుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆరోగ్యావంతమైన సగటు మానవులు ఏడాదిలో కనీసం నాలుగుసార్లు రక్తదానం చేయాలని కోరారు. భవన నిర్మాణ రంగంతో పాటు ఇలాంటి సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రెడాయి సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు,క్రెడాయి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి,కోశాధికారి జగన్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్ చందర్ రెడ్డి,జిల్లా ధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి, అమర్ శాఖమూరి,ఎస్. రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జె.మనోహర్ సంయుక్త కార్యదర్శులు రజినీకాంత్,రాజేందర్ రెడ్డి, కోశాధికారి వెంకటమల్లారెడ్డి మరియు బిళ్ళ రమణ రెడ్డి, యూత్ సభ్యులు హర్షరోహిత్, ఏక సాయి, ఉదయ్, సందీప్, శాంతాన్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

తహసీల్దార్ సత్యనారాయణ

నవతెలంగాణ-శాయంపేట

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించడానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని జోగంపల్లి, మైలారం గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం తహసిల్దార్ సందర్శించి తనిఖీ చేశారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడారు. రైతులు కూడా ధాన్యాన్ని తూర్పారబట్టాలని, 17శాతం లోపు తేమ వచ్చేంత వరకు ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దష్టికి తీసుకురావాలని అన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లారీలు పంపకుండా ఇబ్బందులకు గురి చేసిన, గన్ని సంచుల కొరత తలెత్తిన తనకు సమాచారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. లారీ కాంట్రాక్టర్ నెంబర్ 9393934385ను నిర్వాహకులకు ఇచ్చారు.



వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

జేఏసీ నాయకుల డిమాండ్



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను ముఖ్య మంత్రి వెంటనే సస్పెండ్ చేయాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర జన్ను నరసయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణపై సుప్రీం కోర్టులో ఆగస్టు 1న తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కొంతమంది ఏబిసిడి వర్గీకరణను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ఏబిసిడి వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని చేపడుతూ మాల,మాదిగల మధ్య చిచ్చులు పెడుతున్నారన్నారు. స్వయంగా అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు దాన్ని అడ్డుకోవాలని చూస్తున్నప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారిని హెచ్చరించకుండా, సస్పెండ్ చేయకుండా ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు, టీ ఎం ఆర్ పి ఎస్ నాయకులు మరుపట్ల అంజయ్య, మాస్ నాయకులు మారపల్లి ఎల్లయ్య, చంద్రమౌళి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మామిండ్ల చంద్రయ్య , తూల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు అవమానం


అవహేళనలో పాఠశాల ఉపాధ్యాయులు

నిర్వీర్యంలో విద్యార్థి సంఘాలు

పట్టింపు లేని పాలకులు అధికారులు

నవతెలంగాణ-నడికూడ


దేశ చరిత్రను ప్రపంచ దేశాలు అధ్యయనం చేసి భారతదేశాన్ని ఒక లౌకిక రాజ్యాంగ తీర్చేదిద్దేలా తన మేధాశక్తినంత ఉపయోగించి దేశ రాజ్యాంగాన్ని నిర్మించి నేడు వారి పాలనలో దేశ సమగ్రతకు పాటుపడుతూ ఉద్యోగ కల్పనకు రాజకీయ హక్కులకు, ఉన్నత విద్యాభ్యాస పరిరక్షణ ఉన్నత విద్యాభ్యాసనకు పునాదులు వేశాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్. నేడు రాజకీయ నాయకులు, ఉద్యోగులు భారత రాజ్యాంగ నిర్మాత ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలలో, ప్రధాన కూడలిలో ఆవిష్కరించి పూజిస్తూ ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. మరో చోట కొంతమంది నిస్వార్థ విధానాలనుకు రాజ్యాంగ నిర్మాతను బలిచేస్తూ వారి విగ్రహాలను ధ్వంసం చేస్తూ నాటి కుల విభజనకు అంబేద్కరే కారణమనే ధోరణిలో నేడు ఆయన రచించిన హక్కుల ఫలాలను అనుభవిస్తూనే ఆశయాలను తుంగలో తొక్కుతున్న సంఘటనలు లేకపోలేదని స్థానికులు వాపోతున్నారు. అందుకు నడికూడ మండలంలోని చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సంఘటనక నిదర్శనం అని ప్రజలు వాపోతున్నారు. విద్యార్థి సంఘాల పేరుతో గ్రూపులుగా ఏర్పడి ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులను మచ్చిగా చేసుకుని వారి కబంధ హస్తాలలోనే విద్యార్థి సంఘాలు ఉంటూ రాజకీయానికి పరిమితం అవుతున్నారు. తప్ప ఇలాంటివి సంఘటనలు జరుగుతున్న చోట ఏమాత్రం పట్టించుకోక పోవడంలో అంతర్యం ఏమిటో అనే భావన సైతం ప్రజల్లో లేకపోలేదు. దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలం అంటూ ఉపాధ్యాయులు గొప్ప గొప్ప ప్రసంగాలతో పాఠాలు బోధిస్తూనే రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని పూజించకపోవడం కనీస పరిరక్షణ ఇవ్వకపోవడంలో వారి అంతర్యం ఏమిటో అనే వాదనలు వినిపిస్తున్నాయి. పాఠశాలల్లో నెలకొల్పిన విగ్రహాన్ని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం చాలా దారుణమని కనీసం విగ్రహం తల, మొండెం వేరైనా మరమ్మత్తులు చేసే వరకైనా దానిపై ఒక క్లాత్ ముసుగు వేయకపోవడం దురదృష్టకరమని గ్రామ ప్రజలు వాపోతున్నారు. 'నవతెలంగాణ' 'గ్రామ అభివృద్ధి ఎలా జరుగుతుంది' అనే పరిశీలనలో చర్లపల్లి గ్రామాన్ని సందర్శించగా అందులో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం తల లేని మొండంతో కంటబడింది. ఈ విషయంపై సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టుపల్లి ప్రకాష్‌రావును వివరణ అడగగా పాఠశాల ఆవరణలోకి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి ధ్వంసం చేయడంతో ఇప్పటికి రెండు మూడు సార్లు తలను నామమాత్రంగా సరి చేశాము. అయినా పదేపదే గుర్తు తెలియని వ్యక్తులు తలను కింద పడేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని అన్నారు. పాఠశాల ఒక





దేవాలయంతో సమానం, అలాంటి పాఠశాలలో అసంఘటిత కార్యక్రమాలు, తాగుబోతులకు అడ్డాగా మారాయి, ఇప్పటికైనా పాఠశాలల్లో అసంఘటిత కార్యక్రమాలు జరగకుండా స్కూల్ సమయం అయిపోగానే గేటుకు తాళం వేసి గ్రామపంచాయతీ పర్యవేక్షణలో ఉంచాలని, పాఠశాల యాజమాన్యం పాఠశాలలో ఎలాటి సమస్యలు ఉన్న గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చొరవ తీసుకోవాల్సిన అవసరముందని, రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి రక్షణ కల్పించేలా ప్రభుత్వం, పాలకులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడం దారుణం : బొల్లారం అనిల్‌కుమార్(కాంగ్రెస్ పార్టీ నాయకులు)



చర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గత పాలకులు అధికారులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఉపాధ్యాయులు అవమానించేలా విధులు నిర్వర్తించడం చాలా దారుణం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లకపోవడం, లేదా ధ్వంసమైన విగ్రహాన్ని సరి చేయకపోవడం, ఇన్ని రోజులైనా నిర్లక్ష్యం వహిస్తూ పాఠశాల ఆవరణలో ఎదురుగా ఉన్న తలలేని మొండెంతో అంబేద్కర్ విగ్రహాన్ని అవహేళన చేయడం సరికాదు. పాఠశాల ఆవరణ చుట్టూ ప్రహరీ, గేటు ఉన్నా కూడా తాళం వేయడంలేదు. దీంతో పాఠశాల ఆవరణ తాగుబోతులకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. పాఠశాల ఆవరణ చెత్తాచెదారంతో, మద్యం బాటిళ్లతో డంపింగ్ యార్డ్‌ల దర్శనమిస్తుంది. అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలి.

అంబేద్కర్ విగ్రహాన్ని పునర్ నిర్మించాలి :కొండపర్తి శ్రీనివాస్ (గ్రామస్తుడు)



పాఠశాల ఆవరణలో ధ్వంసమైన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని పునర్ నిర్మించాలి.పాఠశాల ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి మద్యం బాటిల్లను పాఠశాల ఆవరణలో పగల గొడుతున్నారు. ఇకపై అలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టాలి.

ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్లి కొత్త విగ్రహ ఏర్పాటు కషి చేస్తా : చెట్టుపల్లి ప్రకాష్‌రావు(పాఠశాల ప్రధానోపాధ్యాయులు)

పాఠశాల ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ధ్వంసం అయింది వాస్తవమే. అది ఖర్చుతో కూడుకున్న పని. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల, పాలకుల దృష్టికి తీసుకెళ్లి నూతన విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా.

సర్వేలో జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్‌లో నివసిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలో వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వే ప్రక్రియలో భాగంగా, ఎన్యూమరేటర్ ఆలూరి రమేష్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సర్వేలో తమ కుటుంబ సమగ్ర సమాచారం అందించి సర్వే నిర్వహణకు సహకరించారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే సేవలు మరింత సమర్థవంతంగా అందించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో సర్వే ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చిందని ఆయన పేర్కొన్నారు.సర్వేలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు.

జ్వాలా యూత్ ఆపన్న హస్తం



నవతెలంగాణ-మంగపేట

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సాయంతో జ్వాల యూత్ ట్రస్ట్ ఆపన్న హస్తాన్ని అందించింది. మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన భూక్య విగ్నేష్ అనే బాలుడు కొంతకాలంగా ప్లేట్లెట్స్ తగ్గి జ్వరంతో బాధపడుతున్నాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ చిన్నారి ప్రాణాలు నిలిపేందుకు జ్వాలా యూత్ ట్రస్ట్ దాతల ద్వారా సేకరించిన సుమారు రూ.16,200 బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా ముందుంటుందని అన్నారు. తమ ట్రస్ట్ ఇచ్చిన పిలుపుకు స్పందించి బాలుని వైద్యానికి సాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కస్ప ముకుంద కోశాధికారి కొండపర్తి నగేష్ గౌరవ సలహాదారులు బండపల్లి రవి సయ్యద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ప్రవేశ పరీక్ష

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రెండు పరీక్ష కేంద్రాలలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, జిల్లా ప్రభుత్వ పరీక్షల ని యంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో పరీక్షకు 202 విద్యార్థులు నమోదు చేసుకోగా 194 మంది విద్యార్థులు హాజరైనట్లు 08 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లిలో 232 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 217 మంది విద్యార్థులు హాజరైనట్లు 15 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు 5ఏండ్లు రూ.12వేల చొప్పున ఉపకార వేతనం కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో వైద్య సౌకర్యం 144 సెక్షన్ విధించారు. పోలీసుల పర్యవేక్షణలో శాంతిభద్రతలను పరీక్ష కేంద్రంలో వద్ద కల్పించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్త పరిచారు. జిల్లా ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్‌లు ఎస్ లక్ష్మీప్రసన్న, జె ఉమారాణి డిపార్ట్మెంటల్ అధికారులు ఎం పురుషోత్తంరెడ్డి, ఎండి అఫ్రోజ్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్‌డ్రైవ్...శిక్షలు తప్పవు

భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్షలు తప్పవని వాహన దారులు వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని, మద్యం సే వించి పట్టుపడితే మోతాదును బట్టి జరిమానా లేదా జైలు శిక్ష విధి స్తారని భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు హెచ్చరించారు. శనివారం డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ ద్వారా మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులను 65మందిని మేజిస్ట్రేట్ ముందు ప్రవేశ పెట్టగా 9మందికి రెండు రోజుల జైలు శిక్ష విధించి, 56మందికి జరిమానా విధించినట్టు తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు : ఎస్సై



నవతెలంగాణ-చిట్యాల

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లో డ్రంక్అండ్‌డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష, 9మందికి జరిమానా విధించినట్లు తెలిపారు. శనివారం11 మందిని భూపాలపల్లి కోర్టుకు ముందు హాజరు పరచగా జడ్జి శ్రీ రామచంద్ర రావు ఇద్దరు వ్యక్తులకి రెండు రోజులజైలు శిక్షతోపాటు ఫైన్ విధించారన్నారు. తొమ్మిది మందికి ఫైన్ విదించినట్లు తెలిపారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తామని, బాలలకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

ఒకరికి జైలు శిక్ష... ముగ్గురికి జరిమానా..

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ప్రతిరోజు నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో నలుగురు వ్యక్తులను భూపాలపల్లి కోర్టు ముందు హాజరు పరచగా జడ్జి శ్రీ రామచంద్ర రావు ఒకరికి 2 రోజుల జైలు శిక్ష, ముగ్గురు వ్యక్తులకు జరిమానా విధించినట్లు ఎస్ఐ రేఖఅశోక్ ఆదివారం తెలిపారు. వాహన దారులు మద్యం సేవించి వాహన నడపరాదని, మద్యం సేవించి పట్టుబడితే జైలుకు పంపిస్తామని అన్నారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తామని, బాలలకు వాహనాలు ఇవ్వరాదని ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారనకు కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు


అదుపు తప్పి కారు బోల్తా...

బెలూన్లు తెరచుకోవడంతో తప్పిన ముప్పు



నవతెలంగాణ-గణపురం

వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కరెంట్ పోల్ కు ఢీకొని బోల్తాపడిన ఘటన గణపురం మండలంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహా రాష్ట్రలోని అంకీసాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వరంగల్ నుంచి గణపురం మండల కేంద్రానికి కారులో బయలుదేరారు. ఈ క్రమం లో మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామం దాటిన తర్వాత రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను గమనించకపోవడంతో కారు అదుపుతప్పి రోడ్డు పక్క నున్న కరెంటు స్తంభానికి ఢీకొట్టి బోల్తా పడింది. ప్రమాద సమయంలో కారులోని ఎయిర్ బెలూన్స్ తెరచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కాగా, వారిని వరంగల్ లోని ఎస్ఎస్ఆర్ హాస్పిటల్‌కు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ఈ సంఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.



రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన

టేకుమట్ల మండల ఎస్సై ప్రసాద్

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలో గత వారం క్రితం టేకుమట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై జి ప్రసాద్ ఆధ్వర్యంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురిని పట్టుకున్నారు. అందులో నలుగురికి ఒక్కరికి రూ.1000 జరిమానా, రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ భూపాలపల్లి జ్యుడీషియల్ కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు. ఎస్సై జి ప్రసాద్ మా ట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమా దాలు ఎక్కువ జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిం చాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం తగదన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.

ఆడబిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

- దేశ భవిష్యత్ అంగన్‌వాడీ టీచర్లపైనే ఉంది
- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క







నవతెలంగాణ-ములుగు/ఏటూర్‌నాగారం

ఆడబిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని, దేశ భవిష్యత్తు అంగన్‌వాడీ టీచర్లపైనే ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరునాగారం లోని గిరిజన భవనంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరంను జిల్లా కలెక్టర్ దివాకర, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ఎన్నో కష్టనష్టాలకోర్చి గర్భిణులు, బాలింతలు, శిశువులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. వారికి మెరుగైన జీవనానికి పాటుపడుతున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు సరైన గుర్తింపు ఇచ్చేందుకు రిటైర్మెంట్, ఇతర ప్రయోజనాలు అందించేందుకు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతుందని అన్నారు. ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రంలో ముందుగా ములుగు జిల్లాలోనే ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముందస్తు క్యాన్సర్ పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులనుండి బయటప డవచ్చని అన్నారు. ప్రజలంతా నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూ చించారు. ఆటపాటలు, క్రమ శిక్షణతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను నేర్చుకుంటారని తద్వారా దేశం కూడా ఉన్నతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని దశల వారీగా గ్రామ స్థాయి లోకి తీసుకెళ్తామన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలు, ఇతరపనుల్లో హడావిడిగా ఉంటూ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఉండటం వల్ల సాధా రణ ఇన్‌ఫెక్షన్లు ప్రమాదకర క్యాన్సర్లుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతీ మహిళ తప్పకుండా పరీక్షలు చే యించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర మా ట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించాల్సిన ఈ కార్యక్ర మాన్ని రెండు రోజుల కార్యక్రమంగా పొడిగిస్తూ 2వ రోజు ఏటూరునాగారం ఐటీడీఏ గిరిజన భవన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యను ముందుగానే గుర్తిస్తే మంచి చికిత్సలు తీసుకొని ప్రాణాపాయ స్థితి నుండి బట పడవచ్చని సూచించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ... పేదరికంలో ఉన్న చాలామంది మహిళలు సరైన ముందస్తు పరీక్షలు లేని కారణంగా మృత్యువాత పడే ప్రమాదం ఉన్నదని అన్నారు. ఈ క్రమంలో తమవంతు బాధ్యతగా మహిళలను కాపాడాలనే దృఢ సంకల్పంతో సేవలందిస్తున్నామని అన్నారు. శిబిరంలో నమోదు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ తప్పనిసరిగా పరీక్షలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె శిరీష మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిన మంత్రికి, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ కోఆప్షన్ వలియా బీ, వెంకటాపురం మార్కెట్ కమిటీ చైర్మన్, ఏటూరునాగారం సీడీపీఓ ఈపి ప్రేమలత, తాడ్వాయి సీడీపీఓ మల్లేశ్వరి, గ్రేస్ సంస్థ ప్రతినిధులు, డాక్టర్లు, మెడికల్ టెక్నీషియన్లు, అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, డీసీపీయూ, సిహెచ్ఎల్, సఖి, డీహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- జీపీ సిబ్బందికి వినతి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బుద్దారం గ్రామంలో ప్రజా సమస్యలైన ఇంటికి నల్లా కనెక్షన్, కనీస రోడ్డు సౌకర్యం, విద్యుత్ కనెక్షన్ సదుపాయాలు కల్పించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆదివారం ఎండీ సుల్తాన్ బీ, పొడాల కృష్ణస్వామి, సీఐటీయూ నాయకులు దాసరి నితీష్, నర్సింగ్ వినతి పత్రం అందజేశారు. బుద్దారం గ్రామంలో 15ఏండ్లుగా ఇంటింటికి నల్లా కనెక్షన్, రోడ్డు, విద్యుత్ సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాలకులకు, అధికారులకు విన్నవించిన లాభంలేకుండా పోయిందని వాపోయా రు. ఇకనైనా అధికారులు, నాయకులు పెడ చెవినపెట్ట కుండా తక్షణమే మిషన్ భగీరథ కనెక్షన్ సదుపాయం కల్పించి నీటి గోసల నుంచి ఆ కుటుంబాలను కాపాడాలని డిమాండ్ చేశారు, రోడ్డు సౌకర్యం, విద్యుత్ వసతి ఏర్పాటు చేయా లన్నారు. సమస్యలు తీరక పోతే ఎంపీడీఓ, కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు మోటపోతుల ప్రశాంత్‌గౌడ్(32) తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రత్య క్ష సాక్షుల కథనం ప్రకారం... ప్రశాంత్ రోజువారి మాదిరిగా శనివారం రాత్రి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. దీంతో తోటి కార్మికులు ప్రశాంత్‌ను ఓ ప్రయివేట్ వాహనంలో భూపాలపల్లి లోని వంద పడకల ఆస్పత్రికి తరలించారు. ఆయనకు కాలు విరిగిందని తీవ్ర గాయాలు అ యినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రశాంత్ గౌడ్‌ను ప్రభు త్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవిగౌడ్, మాజీ అధ్య క్షులు కుమార్‌గౌడ్, మామిండ్ల వెంకటేశ్వర్లుగౌడ్, మార్క కొమురయ్యగౌడ్, ఆరెల్లి శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు.

ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్‌గౌడ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామీణ వైద్యులు ఐక్యంగా ముందుకెళ్ళుతూ హక్కులు సాధించుకోవాలని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్ నాగులమ్మ ఆలయ ఆవరణలో మండల అధ్యక్షుడు కుక్కడపు అశోక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా కార్తీక మాసంలో భాగంగా నాగులమ్మ అమ్మవారికి దీపారాధన నిర్వహించారు. అనంతరం వారు మాట్లా డారు. పరిమితినికి మించిన వైద్యం చేయొద్దని, ప్రథమ చికిత్స మాత్రమే చే యాలన్నారు. పారా మెడికల్ శిక్షణ తరగతులు పునర్‌ప్రారంభం కోసం ఆయా నియోజకవర్గ వర్గాల్లో, మండలాల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి బాలరాజు, అధికార ప్రతినిధి చెవురి రాజేందర్, ఉపాధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, సంయుక్త కార్యదర్శిగా ముడుతనపల్లి ప్రభాకర్, ఈసీ మెంబర్ లింగన్నపేట శ్రీనాత్, మా జీ జిల్లా కార్యదర్శి భూమయ్య, మండల కోశాధికారి చొప్పరి రాజయ్య ఉపాధ్య క్షులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ కార్య దర్శి రమేష్, సీనియర్ వైద్యులు వొన్న తిరుపతిరావు, శ్రీధర్, లక్ష్మీ రాజాం, చెంద్రమొగిలి పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా బొమ్మ రంజిత్‌గౌడ్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా బొమ్మ రంజిత్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ క్రిష్ణయ్య ఆదేశాల మేరకు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ , ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యాయదేవ్ వరంగల్ కళాశాలలో లా విద్యార్థి బొమ్మ రంజిత్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్టు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్‌గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బీసి విద్యార్థుల హక్కులను రక్షించడం, వారికి సమాన అవకాశాలు కల్పించడం, విద్యా, ఆర్థిక, సామాజిక న్యాయం సా ధించేందుకు పోరాటం చేయాలన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన ఆర్ క్రిష్ణయ్య, పులి శ్రీనివాస్, బుట్టి శ్యాయదేవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



మానవత్వం చాటుకున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ -తాడ్వాయి

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మానవత్వం చాటుకున్నారు. దారిన పోయేవారు తన కళ్లెదుటే ప్రమాదాన్ని గురి కావడం చూసి ఆమె తన వాహనం ఆపి వారిని దగ్గరుండి ఆస్పత్రికి పంపించారు. ఆస్పత్రికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి క్షతగాత్రులను తక్షణ వైద్యం అందించడానికి సిబ్బంది రెడీగా ఉండాలని సూచించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం చిన్న బోయినపల్లి రహదారిపై ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలైనాడు. ఆమె చిన్న బోయినపల్లి కొన్ని ప్రారంభోత్సవాలకు వెళ్తున్న క్రమంలో ఇక్కడ రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఆమె గుర్తించి తన వాహనాన్ని ఆపారు. శత గాత్రుని హుటాహుటిన వారి కాంగ్రెస్ బ ఒందం సహకారంతో, ఏటూరు నాగారం ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. దారిన పోయే వారిని పట్టించుకోకుండా వెళ్ళిపోయి ఉంటే, క్షతగాత్రుల పరిస్థితి ఆందోళనకరంగా మారేదని సామాన్యుల పట్ల మంత్రి సీతక్క మానవత్వం చాటుకోవడం పై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.



ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మంగపేట

ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన మండల కమిటీని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దనసరి రాజేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆదివారం మండలంలోని రాజుపేట గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాజేష్ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. ఆదివాసీ సంక్షేమ పరీషత్ మండలశాఖ అధ్యక్షునిగా పురుషం శివశంకర్ ప్రధాన కార్యదర్శిగా సున్నం నరసింహారావు, ఉపాధ్యక్షులుగా పరిషిక రామారావు, కార్యదర్శిగా పరిశిక రమాదేవి, కోశాధికారిగా కురుసం సాయిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాజేష్ మాట్లాడారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాలను అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ హక్కులను చట్టాలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కొమరం భీం ఆశయాలతో ఉద్యమించాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తాటి సుధాకర్, ఆగబోయిన ప్రశాంత్, బోధ బోయిన సురేష్, పూణేం రాధాకృష్ణ, తాటి రాంబాబు, పాయం భారతి, వెంకట పున్నయ్య, కురుసం వెంకటేశ్వర్లు, బాడిషా నరసింహారావు, శ్రీను, అశోక్, నాగమణి, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అత్యున్నతస్థాయికి ఎదగాలి

- శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులు అత్యున్నతస్థాయికి ఎదగాలని శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ కరుణాకర్ రెడ్డి సూచించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ ఆఫీస్‌లో శాంతినికేతన్ విద్యాలయం 2006-2007 బ్యాచ్ సంబంధించిన పూర్వ విద్యార్థుల సమ్మే ళనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెం ట్ అయిత కరుణాకర్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు జగన్మోహన్‌రెడ్డి, మధుకర్ మధుకర్ సంపత్‌రెడ్డి, సత్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సుమారు 80మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లా డుతూ... ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి తిరుపతి కుమార్ ప్రసాద్, ఉపాధ్యాయురాలు సుజాత, జుబేదా, అనంతలక్ష్మి పాల్గొన్నారు.





పెట్రోల్ పంప్ ప్రారంభం

- పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్
- పీఏసీఎస్ చైర్మెన్ బొక్క సత్తిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ - ములుగు

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ఆదివారం ములుగు మండలం రామచంద్రాపూర్ లో పోరిక పుల్ సింగ్ కుమారుడు పోరిక రేవంత్ నూతనంగా ప్రారంభిస్తున్న భారత్ పెట్రోలియం బంక్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతమైన ప్రమాణాలు పాటిస్తూ పెట్రోల్ బంక్ యాజమాన్యం ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సాంబయ్య స్వామి, జైపాల్, జిల్లా నాయకులు లక్కీ, రమనాకర్, రాకేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

అథ్లెటిక్ పోటీలో 'సన్ రైజర్స్' సత్తా...



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రం లోని సన్ రైజర్స్ స్కూల్ విద్యార్థులు 10వ తెలం గాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఛాంపియన్ షిప్‌లో సత్తా చాటారు. ఆదివారం జాకారంలో ములుగు డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ అండర్-12 నిర్వహించారు. 6వ తరగతి కె నేహ జావెలిన్ త్రో, షాట్ పుట్‌లో గోల్డ్ మెడల్, 5 వతరగతి ఎస్ అవంతిక అండర్-12 జావెలిన్ త్రో,లాంగ్ జంప్‌లో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు వారిని అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, వ్యాయామ ఉపాధ్యా యుడు డి ప్రభు కిరణ్, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ -ములుగు

విద్యార్థులకు చదువుతో పాటుగా ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహిం చడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా బలపడుతారని జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి సీహెచ్ రవీందర్‌రెడ్డి అన్నారు. జిల్లా స్థా యిలో క్రీడా, సాంస్కృతిక పోటీలను ఆదివారం నిర్వహించారు. జిల్లా లో ఉన్న అన్ని బీసీ హాస్టల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. గెలిచిన విద్యార్థులకు బహుమ తులను అందజేశారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటా...

హత్య గురైన కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా

నవతెలంగాణ-వాజేడు

పోలిస్ ఇన్‌ఫార్మర్ల పేరుతో వాజేడు మండలంలో మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన ఉయిక రమేష్, అర్జున్ కుటుంబాలను ఆదివారం భద్రా చలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పరామర్శించారు. ఈ సం దర్భంగా బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసానిచ్చారు. మావోయిస్టుల చే తిలో గురైనందుకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం పిల్లల చదువులకు, వారి కుటుంబ పోషణకు అవసర మ య్యే లా అన్నివిధాల సహకారాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి అందేలా చూస్తా నని భరో సానిచ్చారు. బాధిత కుటుంబాలను అధైర్యపడవద్దని తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విక్రాంత్, ప్రసాద్ బాబు రాజు, వెంకటాపురం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాకారులకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామ సమీపంలో శ్రీనివాస్ నగర్ కాలనీలో నెల్లుట్ల ఫౌండేషన్ లక్ష్మారావు-అనసూయమ్మల కళాపీఠం ఆధ్వర్యంలో ఆదివారం జనగామ జిల్లా పద్య నాటక సమాజాల సమాఖ్య నూతనకార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా జిల్లాకు చెందిన వివిధ రంగస్థల కళాకారులను ఫౌండేషన్ వ్యవస్థాపకులు నెల్లుట్ల రవీందర్‌రావు-లక్ష్మి దంపతులు ఘనంగా సన్మానించారు.జానపద కళలను ఆదరించి వాటిని పునర్జీవింప జేయాలని నెల్లుట్ల రవీందర్‌రావు అన్నారు. జనగామ జిల్లా(రంగస్థల నాటక సమాజాల సమాఖ్య) కళా కారుల సంఘ జిల్లా బాధ్యులుగా అధ్యక్షులుగా ఎంపికైన అకినపల్లి రవీందర్‌ను, ప్రధానకార్యదర్శిగా నియమింపబడిన వంగ వేంకటేశ్వర్లు, కార్యవర్గ దాభ్యులుగా ఎంపికైన చంద్రయ్య, శ్రీనివాస్‌లను, రామస్వామిలను ఇతర ఆర్టిస్టులను నెల్లుట్ల ఫౌండేషన్ అభినందన సభలో ఘనంగా సత్కరించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్‌రావు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ కాలనీ అధ్యక్షులు చెట్టిపల్లి నరేందర్‌రెడ్డి విచ్చేయగా ఆత్మీయ అతిథులుగా జీవీఎస్ గిరి, ఇతరమిత్రులంతా పాల్గొని ప్రోగ్రాం విజయవంతం చేశారు. సన్మానితులు తమను సత్కరించినందుకు ఆనందాన్ని వ్యక్త పరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

తుడుందెబ్బ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్ ఆవరణలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల కమిటి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య రమణాల లక్ష్మయ్య ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్, పట్టం కన్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మల్లెల రాము జిల్లా అధ్యక్షులు పాల్గొని కర పత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ డిసెంబర్ 10న మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే తుడుం దెబ్బ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని, ఎస్టీ వర్గీకరణపై కమిషన్ నియమించాలని, ఏజెన్సీ ప్రాంతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గ్రామాలలో ఇందిరమ్మా కమిటీలలో ఉన్న గిరిజనేతరుల సభ్యులను వెంటనే తొలిగించాలని. గిరిజనేతరుల ఎన్నిక రాజ్యాంగ చట్టాలైన " పీసా చట్టాన్ని " నిర్వర్యం చేయడమే అవుతుందని కమిటీలలో ఉన్న గిరిజనేతరుల సభ్యులను వెంటనే తొలిగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పూనేం సందీప్, మండల అధ్యక్షుడు, మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు కోటేం నాగేశ్వర్ రావు, ఈసం వెంకన్న, పెనక సతీష్‌లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో మాడల్‌స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులకు పథకాలు

నవతెలంగాణ-కొత్తగూడ



కాజీపేటలోని కిజామీ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్ ఆధ్వర్యంలో తొమ్మిదవ జాతీయస్థాయి ఓపెన్ కరాటే పోటీల్లో మండల కేంద్రంలో ని గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొని 8 బంగారు పతకాలు, 6 రజత పథకాలు,2 కాంస్య పథకాలు సాధించారు. ఈ పథకాలను తమిళనాడుకు చెందిన అంతర్జాతీయ మన్ సూరియా కుంగుఫూ అధ్యక్షులు సీతః సత్య, టోర్నమెంట్ ఆర్గనైజర్ మాస్టర్ జి.ధనరాజ్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈకార్యక్రమంలో కుంగ్ ఫు కరాటే మాస్టర్ సిద్ధ బోయిన సంజీవ, ఉపాధ్యాయులు పెనుక ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

వివేకానంద విగ్రహాన్ని తొలగిస్తే ఆందోళన చేస్తాం

విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి మల్యాల రవి

నవతెలంగాణ-చెన్నారావుపేట



వివేకానందుడి విగ్రహాన్ని తొలగిస్తే ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి మల్యాల రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహాన్ని విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, సహ కార్యదర్శి ముసుకు రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు స్వామి వివేకానందుడి విగ్రహాన్ని తొలగించాలని చెన్నారావుపేటలోని పార్వతీ పరమేశ్వర రైస్‌మిల్ యజమాని కొమురవెల్లి సాత్విక్ గుప్తా చేస్తున్న ప్రయత్నాలపై విశ్వహిందూ పరిషత్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయుడైనస్వామి వివేకానందుడి విగ్రహం చెన్నారావుపేటలో నెలకొల్పటం గర్వకారణమని పేర్కొన్నారు. నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం కలగకుండా, ఆర్టీసీ బస్టాండు పక్కన ఉన్న వివేకానందుని విగ్రహాన్ని తొలగించాలనే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. ఎవరైనా దుష్టశక్తులు విగ్రహాన్ని తొలగించే ప్రయత్నం చేస్తే విశ్వహిందూ పరిషత్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ననుమాస కర్ణాకర్, కార్యదర్శులు దొంతి సంతోష్, తాళ్లపల్లి రమేష్, ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, హంస సాంబయ్య, గొడిశాల మల్లయ్య కాలె రాములు, వనపర్తి మల్లయ్య, మండ రంజిత్, కొత్త ఉపేందర్, సిద్ధ ఉపేందర్, దొనికల వీరభాస్కర్, నాంపల్లి రాజు, తాడిపత్రి ఆనందం పాల్గొన్నారు.

భద్రకాళి దేవాలయాన్ని సందర్శించిన జబర్దస్త్ టీం

నవతెలంగాణ-వరంగల్

హన్మకొండ జిల్లాలోని భద్రకాళి దేవాలయాన్నిఆదివారం జబర్దస్త్ టీం సందర్శించారు.అనంతరం వరంగల్‌లోని ఓ సినిమా థియేటర్‌లో జబర్దస్త్ టీం నాయకులు రాకింగ్ రాకేష్ బృందం కేసీఆర్ సినిమాను వీక్షించారు. జబర్దస్త్ టీంతో సెల్ఫీలు దిగడానికి ప్రేక్షకులు ఆసక్తి కనపరిచారు. సినిమా థియేటర్ ఆవరణలో సందడి నెలకొన్నది.ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,11వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశరాములు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉప్పుగల్లు నందు1995-1996 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు ఉప్పుగల్లు కు రూ.20వేలతో స్పోర్ట్స్ , జాతీయ నాయకుల చిత్ర పటాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య, సంపత్ కుమార్, మల్లారెడ్డి, సదానందం, గిరిజ మేడమ్‌లను పూర్వ విద్యార్థులు వెంకట స్వామి, ఎల్లా గౌడ్, రాజిరెడ్డి, భాస్కర్, రాజిరెడ్డి, రాజు, రమేష్, ఎండీ.సలీం, యాదగిరి, నాగరాజు, కుమారస్వామి, రవీంద్రచారి, శైలజ, మాధవి, ప్రవీణ, జ్యోతి, శ్రీదేవి, రజిత, చంద్రకళ, పూర్వ విద్యార్థులందరూ పాల్గొని ఆటపాటలతో సంతోషంగా తీపి గుర్తులను పంచుకున్నారు.

బోనస్ బోగస్ కాదు.. రైతులకిచ్చిన మాట నెరవేరుస్తున్నాం..

రూ.18 కోట్ల అభివృద్ధి పనులకు ప్రొసిడింగ్ లు
ప్రతిపక్షాలవి దివాలకోరు రాజకీయాలు
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి డోకా లేదు
మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసి రైతు సంక్షేమానికి కృషి చేస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు దివాలకోరు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బోనస్ బోగస్ అంటున్న హరీష్‌రావు మాటలు వాస్తవం కాదని, బోనస్ బోగస్ కాలేదని బోనస్ నిజమైందన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఎస్‌డీఎఫ్, ఎన్‌పీడీసీఎల్, ఎంఎస్ఆర్ ఈజీఎస్, కుడా, జిడబ్ల్యూఎంసీ ద్వారా వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన రూ.18 కోట్ల ప్రొసిడింగ్ కాపీలను నియోజక వర్గ పరిధి గ్రామాల ప్రతినిధులతో కలిసి అందించారు. ఎస్‌డీఎఫ్, ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాల భవనాలు, గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రామాల్లో లోవోల్టేజి సమస్యను శాశ్వతంగా తీర్చేందుకు కొండాపూర్(చిల్పూర్), సాగరం(జఫర్‌గడ్), కుర్చ పల్లి(రఘునాథపల్లి) లలో 33/ 11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఎన్‌పీడీసీఎల్ రూ.కోటి మంజూరు చేసిందన్నారు. త్వరలోనే జిల్లాలో విద్యుత్తు అంతరాయం లేకుండా 220/132 సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ లు అధికారం కోల్పోయిన అక్కసుతో కాంగ్రెస్‌పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలికారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చి ఏడాది గడవక ముందే ప్రతిపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఎద్దేవా చేశారు. వయనాడ్ లో 4 లక్షల పైచిలుకు మెజారిటీతో భారీ విజయం సాధించిన ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రియాంక గాంధీ గెలుపుతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ వచ్చిందన్నారు. . ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్‌రెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, నాయకులు లింగాజి, దిలీప్‌రెడ్డి, కొలిపాక సతీశ్, మండల పార్టీ అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, కోళ్ల రవి, గడ్డమీది సురేష్, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెల్లపు వెంకటస్వామి, సారంగపాణి, శంకర్, బొల్లు లక్ష్మి జ్యోతిరెడ్డి, చిగురు సరిత, మేకల నరేందర్, జనగామ మార్కెట్ డైరెక్టర్ శ్రీలత రెడ్డి, మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ మార్కెట్ కమిటీ మూడవ చైర్‌పర్సన్‌గా మంజుల

నేడు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం
ప్రమాణ స్వీకారోత్సవానికి రైతులు తరలి రావాలి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ మూడవ చైర్మన్ గా మండలంలోని లావుడియా మంజుల భాస్కర్ నాయక్ లను నియమించిన విషయం తెలిసిందే. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు గిరిజన మహిళకు అవకాశం కల్పించడంతో నేడు (సోమవారం) మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు యువ నాయకురాలు, ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డికి పట్టం కట్టడంతో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని ధృఢ సంకల్పంతో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డిలు అదే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారు. 2019లో ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన లావుడియా మంజుల ఓటమిని చవి చూడడంతో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటే ఉంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు. గిరిజనులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా గిరిజన యువ నాయకురాలు లావుడియా మంజులకు పట్టం కట్టారు. కొడకండ్ల మార్కెట్ కు అనుసంధానంగా ఉన్న పాలకుర్తిని అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు 2008లో సబ్ మార్కెట్ యార్డ్ గా ప్రకటించారు. 2015లో సబ్ మార్కెట్ యార్డ్‌కు చాకలి ఐలమ్మ మార్కెట్ యార్డ్‌గా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు నామకరణం చేశారు. 2017లో పాలకుర్తిలో ఐలమ్మ మార్కెట్ ను ఏర్పాటు చేశారు. 2018లో మార్కెట్ కమిటీ మొదటి చైర్మన్ గా, 2019లో మార్కెట్ కమిటీ రెండవ చైర్మన్ గా అప్పటి ప్రభుత్వం నియమించడంతో 2024లో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గిరిజన మహిళలకు అవకాశం రావడంతో మండలంలోని పెద్దతండ (కె) గ్రామానికి చెందిన లావుడియా మంజులకు అవకాశం కల్పిస్తూ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డిలు కృషి చేశారు. యువతను ప్రోత్సహించేందుకే ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డిలు ఆదర్శంగా నిలుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. సోమవారం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు హాజరవుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయకులు ఆదివారం తెలిపారు. మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

డాటా ఎంట్రీ కీలకం..

ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామంత్రి భట్టి
జిల్లా కలెక్టర్‌లతో వీసీ ద్వారా సమీక్ష
సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్‌భాషాషేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి పెట్టిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి.. హౌస్ లిస్టింగ్ ప్రకారం సర్వే పూర్తి అయ్యిందని, ఎవరైనా తమ కుటుంబ వివరాలు ఇవ్వాల్సి ఉంటే గ్రామం లో అయితే పంచాయతీ సెక్రటరీకి, మున్సిపాలిటీ లోవార్డు ఆఫీసర్ కు 76739 71836, 84668 51968, 99481 87334 ఈ మూడు ఫోన్ నెంబర్ లకి ఫోన్ చేసి అయినా వివరాలను రెండు రోజుల్లో ఇవ్వలిసిందిగా క్షేత్ర స్థాయి అధికారుల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అలాగే డేటా ఎంట్రీ గురించి మాట్లాడుతూ సేకరించిన సర్వే వివరాలను పక్కాగా ఆన్‌లైన్లఓ నమోదు చేసేందుకు సరిపడా డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తీసుకోవడం జరిగిందని, జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లో సర్వే వివరాలు పక్కాగా నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇచ్చామన్నారు.. ప్రభుత్వ స్కూల్ లలో, హాస్టల్‌లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీ లు చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా లేదా అనే అంశం పైన నివేదికలను తెప్పించుకున్నట్లుగా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న అన్ని హాస్టల్ లో పాఠశాలలో విద్య తో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందేలా తగు జాగ్రత్త లు తీసుకుంటామన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ- జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి(జి) గ్రామానికి చెందిన కొంతం లక్ష్మీనారాయణ నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా ఆరోగ్య నిమిత్తం వారి కుటుంబ సభ్యులైన కొంత లక్ష్మీనారాయణ భార్య యగు యాకలక్ష్మి, కుమారుడు సాయికుమార్ రూ.50 వేల సీఎం సహాయనిధి చెక్కును ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈసందర్భంగా మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, మాజీ సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్‌లకు వారి యొక్క కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కొంతం యాదగిరి, అన్నపు అజయ్, కొంతం నాగేష్‌లు పాల్గొన్నారు.



ఎస్సీ కమ్యూనిటీ భవనానికి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షలు విడుదల



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని చీటూరు గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ.10 లక్షలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు చేయించారు. ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ మధు, సోమనర్సయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దీలిప్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీలతరాజారవీందర్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు సంపత్, నాయకులు, చీటూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు..



మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త బండారు సోమన్న తల్లి బండారి లక్ష్మీనరసమ్మ మృతిచెందగా ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటుందని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటనారాయణ, మాజీ వార్డ్ మెంబర్ షానా తదితరులు పాల్గొన్నారు.

ఒయాసిస్ ఫెర్టిలిటీ మొదటి వార్షికోత్సవం

డాక్టర్ కావ్య రావు జలగం



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

సంతానం లేని దంపతులకు సంతాన భాగ్యం కల్పిస్తూ వారి కళ్ళల్లో ఆనందాన్ని అందిస్తుంది ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ అని డాక్టర్ జలగం కావ్యరావు అన్నారు. హనుమకొండ బ్రాంచ్ మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కావ్య రావు, డాక్టర్ కష్ణ చైతన్య, డాక్టర్ అంజనీ దేవి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ భోజరాజు రోహిత్, డాక్టర్ ప్రసన్న లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కావ్యరావు మాట్లాడుతూ భారతదేశంలోనే ప్రముఖ ఫెర్టిలిటీ కేర్ ప్రొవైడర్ అయిన ఒయాసిస్ ఫెర్టిలిటీ, హన్మకొండ ఫెర్టిలిటీ సెంటర్, 2017 నుండి ప్రజలకు సేవలందిస్తున్న వరంగల్ శాఖ వారసత్వాన్ని అందిపుచ్చుకుంటూ తన మొదటి వార్షికోత్సవాన్ని వేడుకగా చేసుకుంది. జంటలు సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించడానికి, అధునాతన, సైన్స్ ఆధారిత చికిత్సల ద్వారా వారి తల్లిదండ్రులవ్వాలనే వారి కలలను నెరవేర్చుకోవడానికి ఒయాసిస్ ఫెర్టిలిటీ తిరుగులేని నిబద్ధతను ఈ మైలురాయి చాటిచెబుతుంది. ఒయాసిస్ ఫెర్టిలిటీ కోఫౌండర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి.రావు, కిరణ్‌లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ సైన్ టిఫిక్హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కష్ణ చైతన్య మంత్రవాది గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ సైన్ టిఫిక్ హెడ్ అండ్ క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కష్ణ చైతన్య మంత్రవాది మాట్లాడుతూ ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా తల్లిదండ్రులవ్వాలనే కలను సాధించడంలో ఎన్నో జంటలకు సహాయం చేశామని,తమ ఫెర్టిలిటీ కేర్ సేవలు ఎగ్, స్పెర్మ్ ఫ్రీజింగ్ వసతి ద్వారా భార్య భర్తలు లేదా నేటి తరం వారు వారి భవిష్యత్తు కోసం సంతానోత్పత్తిని కాపాడుకునే ఎంపికను అందించడం ద్వారా కుటుంబ ప్రణాళిక గురించి అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా వారికి సాధికారికత ఇస్తాయి అని అన్నారు. వయస్సు, మెడికల్ హిస్టరీ, జీవనశైలికి సంబంధించిన అనుకూలీకరించిన సంతానోత్పత్తి పరిష్కారాలను అందించడం ద్వారా హన్మకొండ కేంద్రం ఒక సంవత్సరంలోపుగానే ఫెర్టిలిటీ వైద్యంలో అగ్రగామిగా మారింది. ఈ మైలురాయి సాధించడంపై ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యరావు మాట్లాడుతూ హన్మకొండలోని ఒయాసిస్ ఫెర్టిలిటీ ప్రారంభమైనప్పటి నుండి ప్రపంచ స్థాయి సంతానోత్పత్తి చికిత్సలకు మాత్రమే కాకుండా పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి కట్టుబడి ఉంది. ఈ చికిత్సల్లో 70% విజయం సాధించడం మా క్లినికల్ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇప్పటివరకు సుమారు 6000 మంది జంటలకి సంతాన సాఫల్యత అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా సంతానం పొందిన ఆయా దంపతుల కుటుంబాలు పిల్లలు హాజరవ్వడంతో వారి అనుభవాలను ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ వైద్యులు సిబ్బంది, పిల్లలు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండలంలోని పాపయ్యపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు ప్రథమ కుమారుడు వంశీకృష్ణ-కావ్య వివాహ రిసెప్షన్ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,బ్లాక్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిండెంట్స్ సిద్దెన రమేష్,తప్పేట రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, బ్లాక్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమిరోద్దీన్, గ్రామ పార్టీ అధ్యక్షులు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు,భోజెర్వు మాజీ ఉప సర్పంచ్ కుసుమ సతీష్, అమృతండా గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ అబ్బులు, ధర్మతండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య శంకర్,కుండే భద్రయ్య,వార్డ్ మెంబెర్ మేడి సంతోష్, మండల రవి, అబ్బదాసి సధాకర్, కన్నం సందీప్,మండల యూత్ నాయకులు వినోద్, ఉప్పరి కొమురయ్య, బోడ రవి, భూక్య రాజు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మొండ్రాయి గ్రామ చెరువు తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త ధారావత్ రాయుడు తండ్రి భాను నాయక్ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ఆకుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సిద్దు నాయక్, మొండ్రాయి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





మానుకోటలో కేటీఆర్ సభను అడ్డుకుంటాం

గిరిజన రైతులకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది

గిరిజన ద్రోహి కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్

గిరిజన శక్తి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్ చౌహాన్

నవతెలంగాణ-మహబూబాబాద్

పోడు భూములకు పట్టాలు అడిగినందుకు గిరిజనులను చెట్టుకు కట్టేసి కొట్టించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని మానుకోటలో మెడికల్ కళాశాల ఎస్పీ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం కోసం గిరిజనుల భూములు లాక్కున్నది టీఆర్ఎస్ పార్టీయేనని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్, గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర శరత్ నాయక్‌లు విమర్శించారు. ఆదివారం గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ మనుకోటలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గిరిజన శక్తి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎం.వెంకటేష్‌చౌహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులను కేంద్ర బిందువుగా చేసుకొని బిఆర్ఎస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలు పొందాలని, ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కుట్ర చేస్తుందని, గిరిజనులు బీఆర్ఎస్ నాయకులు మాటలను నమ్మి మోసపోవద్దని, కేటీఆర్ కుట్రలకు బలి కావద్దని, గతంలో ఖమ్మంలో మిర్చి పండించుకున్న గిరిజన రైతులు ధర పెంచమన్నందుకు బేడిలేసి జైలుకు పంపిన చరిత్ర ఈ బీఆర్ఎస్ పార్టీదని, బిఆర్ఎస్ పార్టీ గిరిజనుల తండాలకు వచ్చి మాట్లాడే హక్కు లేదని, గిరిజనుల పేరుమీద పట్నం నరేందర్ రెడ్డి తన అనుచరులు సురేష్ లాంటి వ్యక్తులు అనేకమంది గుండాలను తీసుకువచ్చి కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద దాడి చేసే ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కుట్రలో భాగంగా ఎన్నో ప్రయత్నాలు చేయడం జరిగిందని, కాని పేద అమాయక గిరిజనుల జీవితాలతో చెలగాటమాడుతూ రాజకీయం చేస్తున్నారని, వాటి మీద సమగ్రమైన దర్యాప్తు చేసి తక్షణమే కేటీఆర్‌ను అరెస్టు చేయాలని ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ నరేందర్ పవార్, ఉపాధ్యక్షుడు రవి నాయక్, రాష్ట్ర కార్యదర్శి శివానాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భాస్కర్, కురవి మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సిద్ధునాయక్, వినోద్, మంగీలాల్ శీనునాయక్, వాసునాయక్, విజయ్, నవీన్, సతీష్, సురేందర్‌నాయక్, వీరన్న. నరేశ్, రాష్ట్ర కమిటీ నాయకులు, గిరిజన శక్తి రాష్ట్ర ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన ద్రోహి కేటీఆర్..

గో బ్యాక్ కేటీఆర్

ఏం మొఖం పెట్టుకొని మానుకోటకు వస్తున్నావు

బోడ రమేష్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మానుకోటలో 25వ తేదీన కేటీఆర్ చేపట్టబోయే ధర్నాకు వ్యతిరేకంగా మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీస్ భూ బాధితులు అయిన బాబునాయక్ తండ గిరిజనుల సమక్షంలో గిరిజనులకు మద్దతుగా లంబాడి హక్కుల పోరాట సమితి మానుకోట జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కేటీఆర్ గో బ్యాక్ అంటూ ఫ్లెక్సీ ప్రదర్శన చేశారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కేటీఆర్ గో బ్యాక్ అంటూ మానుకోటలో ఎందుకు వస్తున్నావు, లగచర్లలో జరిగిన ఘటనకు మానుకోటలో చేపట్టబోయే ధర్నాకు సంబంధం ఏమిటి? మీరు గిరిజన పక్షాన ఉండి ఉంటే గతంలో మీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బాబు నాయక్ తండా గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న వారసత్వ భూములను మెడికల్ కాలేజీ, ఎస్పీ కార్యాలయం కోసం దాదాపుగా వంద ఎకరాల భూమిని గిరిజన ప్రజల నుండి లాక్కున్నది మీ పార్టీ కాదా అని ప్రశ్నించారు. అప్పుడు మీకు గిరిజనులు గుర్తుకు రాలేదా గిరిజన మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి జైలుకు పంపించింది మీరు కాదా అప్పుడు ఎందుకు పరామర్శించడానికి రాలేదు మానుకోటలో ఉన్న మీ ఎమ్మెల్యేలు ఎంపీ, మంత్రి గిరిజన భూములను కబ్జా చేసుకుని గిరిజలకు ఇబ్బందులకు గురిచేస్తే అప్పుడు గుర్తుకు రాలేదా అన్నారు మానుకోట పర్యటన మానుకో అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, టౌన్ అధ్యక్షుడు హథీరాంనాయక్, జిల్లా యువజన అధ్యక్షుడు సాయినాయక్, జిల్లా నాయకులు వినోద్‌నాయక్, భూబాధితులు భూక్య పద్మ, భూక్య అమ్మాయి, భూక్య అనసూర్య, బుజ్జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభలను విజయవంతం చేయాలి..



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన విజయోత్సవ సభలను విజయవంతం చేయాలని తెలంగాణ సంస్కృతి సారథి బండ వెంకన్న, కళాబృందం సభ్యులు అన్నారు. ఆదివారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఆర్వో ఆధ్వర్యంలో జిల్లాలోని 468 గ్రామాలు 4 మున్సిపాలిటీల పరిధిలో ప్రజాపాలనలో ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయాలను ప్రజలకు వివరించినట్లు వెంకన్న తెలిపారు. అంతేగాక ప్రకృతి పర్యవసనాలు, పచ్చదనం పరిశుభ్రత, పట్టణ అభివృద్ధి, గ్రామ అభివృద్ధిలో పల్లెలు అంశాలపై కళాబృందం సభ్యులు ఆటపాటల ద్వారా ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ గాయకులు కవి, రచయిత కొమిరె వెంకన్న, మిట్టగడుపుల భరత్, కందుకూరి అనిల్, వంగూరి శ్రీనివాస్‌రావు, పోతురాజు అశ్విని, చెడుపాక కవిత, ఈసం సింధూజ, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కురవి




టీఎస్ యూటీఎఫ్ కురవి మండల అధ్యక్షురాలిగా పి.మంజుల ప్రధాన కార్యదర్శిగా ఎం.ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా డి.వీరన్న, ఎస్.శైలజ కోశాధికారిగా జి.బాలరాజు, కార్యదర్శులుగా సీహెచ్.ప్రదీప్, బి.బాబు, ఆర్.సురేష్, ఎ.రమ్య, టి.మల్లయ్య పి.మాధవి, వరప్రసాద్ ఆడిటర్‌గా ఎస్కే.సలీం, ఆడిట్ కమిటీ సభ్యులుగా భాస్కర్‌లు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే.యాకూబ్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ నేపథ్యంలో నేడు(సోమవారం) నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులకు, నిర్వహణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేల, డాటా ఎంట్రీ విధులలో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరు. కావున ప్రజలు దీనిని గమనించి ఈసోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సూచించారు.

ఎస్సై సతీష్ సేవలు అభినందనీయం..

ఘన సన్మానం..

నవతెలంగాణ-మరిపెడ



పోలీస్‌శాఖలో ఉత్తమ సేవలందిస్తూ ప్రతిభ కనబరిచి తెలంగాణ డీజీపీ చేతులమీదుగా మరిపెడ ఎస్సై బొలగాని సతీష్‌గౌడ్‌ను ప్రశంసా, రివార్డు అందుకోవడం అభినందనీయమని మరిపెడ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక మరిపెడ పోలీస్‌స్టేషన్ లో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించి మరెన్నో అవార్డులు, పొందాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు షేక్ అఫ్జల్, సయ్యద్ సర్వర్, ఫ్రూట్ అప్సర్, బల్లెం రవి, భయ్యా లింగయ్య, రమేష్‌నాయక్, రవి, శ్రీను, గోరే రహీం, అప్సర్, పరశురాములు, రెగ్జిన్, మహబూబ్ పాషా, లింగన్న, ఖాజాపాషా తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-మహబూబాబాద్



టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబాబాద్ మండల శాఖ సమావేశం మండల శాఖ అధ్యక్షులు మేకల కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 1న కురవి మండల కేంద్రంలో జరిగే యూటీఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈమహాసభలో తెలంగాణ విద్యారంగ పరిస్థితులు, విద్యారంగ అభివృద్ధి కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారా మార్గాల మీద చర్చ చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మహాసభలలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, కార్యదర్శులు సోమశేఖర్, మల్లారెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బానోత్ హరినాయక్, మండల ప్రధానకార్యదర్శి రాజశేఖర్, సీనియర్ సభ్యులు ఇమామ్,కోటూరు శ్రీను, రాంజీ, షబ్బీర్, భరత్‌లు పాల్గొన్నారు.

ఇప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్‌కు వంద సీట్లు..



కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

కేటీఆర్ మహాధర్నా కు పార్టీ శ్రేణులు తరలిరావాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 100 సీట్లకు పైగా కైవసం చేసుకుంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు తీవ్ర వ్యతిరేకత పెరుగుతుందన్నారు. లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చాడని, ఆయన గిరిజన ద్రోహి అని విమర్శించారు. గిరిజనులను జైలుకు పంపి వారి భూములను రాష్ట్ర ప్రభుత్వం లాక్కుంటుందని ఆరోపించారు. రాష్ట్రంలోని పేదల భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అక్రమంగా రైతులు, మానాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేసేంత వరకు మాపోరాటం ఆగదన్నారు. కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజల సొమ్మును దొచుకుంటున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ నాయకుల్లో భయం పట్టుకుందన్నారు. ఏడాది కావస్తున్నా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ సభకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకుంటుందన్నారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని, వారిని అన్ని విధాల కాపాడుకుంటానని భరోసా కల్పించారు. నేడు(సోమవారం) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే గిరిజన మహాధర్నాకు పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, గాంధీ నాయక్, రాజేందర్, పటేల్ నాయక్, హరీష్, వెంకన్న, ఎండీ షర్ఫీద్దీన్, గంగాధర్, కష్ణమూర్తి, చిలుక భిక్షపతి, సమ్మయ్య, రఘు, వేణు, అనుదీప్, హేమాని, బాలు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు జీవన భృతి ఇవ్వాలి

అఖిల భారత ప్రగతిశీల

వ్యవసాయ సంఘం ఉపాధ్యక్షులు వీరన్న

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు జీవన భృతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ సంఘం ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆదివారం తొర్రూర్, అన్నారం రోడ్డు కూలీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంఘం పిలుపులో భాగంగా నవంబర్ 10 నుండి 24 వరకు గ్రామాలలో విస్తృత ప్రచారం, 25నుండి 30 వరకు మండల, డివిజన్ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమం, డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ మందు ధర్నాలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడ్డ కూలీలు సరైన పని దొరకక పట్టణాలకు వలస పోలేక అర్థాకలితో జీవిస్తున్నారన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు, భరించలేని విద్యా, వైద్యం ఖర్చులు వ్యవసాయ కూలీల జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి జీవన భృతి కింద రూ.12,600 చెల్లిస్తానని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం చేసి వారిని కార్మికులుగా గుర్తించి భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని, మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో జరుగు ఆందోళనలో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు గజ్జి యాకన్న, వెంకటయ్య, పుల్లయ్య, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



వాణిజ్య పంటలపై రైతులు దృష్టి సారించాలి

జిల్లా ఉద్యానవన అధికారి జినుగు మరియన్న

పంటలు, తోటలపై రైతులకు సూచనలు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రైతులు వాణిజ్య పంటలపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు ఆదివారం మండలంలోని మాటేడు గ్రామంలోని మిరప, కూరగాయల పంటలు, మామిడి తోటలను సందర్శించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చినారు. మాటేడు గ్రామంలో చాలా ఆదర్శవంతంగా పండిస్తున్నటువంటి రైతు ధీకొండ భిక్షపతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి భిక్షపతిని అభినందించారు. ఈ రోజులలో కమర్షియల్ క్రాప్స్ వైపు మొగ్గు చూపుతున్న రైతులు ఇవాల ప్రజల అవసరార్థం కూరగాయల పంటల వైపు తన వ్యవసాయాన్ని మళ్ళించి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నటువంటి ఇలాంటి రైతులు చాలా మంది ముందుకు రావాలని సూచించారు. గతంలో మనం రాష్ట్రం కూరగాయలను బయట రాష్ట్రాల నుంచి దిగిమతి చేసుకునేదని ఇప్పుడు ఇలాంటి ఆదర్శమైన రైతుల తోటి మనమే ఇక్కడ కూరగాయలు పండించుకోవడం వలన సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులోకి వచ్చేటువంటి పరిస్థితులు కల్పిస్తున్న రైతులందరిని అభినందిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి సబ్సిడీలను అందుకుంటూ మిగతా రైతులు కూడా ఈ కూరగాయల పంటలలో ముందుండాలని సూచించారు. మామిడి తోటల రైతులకు సరైన అవగాహన లేక మామిడి తోటలో నష్టం వాటిల్లుతుందని చాలామంది రైతులు మామిడి తోటలను తీసివేస్తున్నారని, కాని సరైనటువంటి సస్యరక్షణ పద్ధతులు అవలంభిస్తే మామిడి తోటలో కూడా మంచి లాభాలు పొందవచ్చునని ఇట్టి విషయమే అతి త్వరలో మండలంలోనే కాకుండా మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా మామిడి తోట రైతుల రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించే కార్యక్రమం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో రైతులు ధీకొండ భిక్షపతి, ప్రవీణ్, రాజు ధీకొండ స్వామి దీకొండ కుమార్, పోరుగంటి రాములు, ఎర్ర ప్రవీణ్‌కుమార్, ధీకొండ శ్రీను, వల్ల శ్రీకాంత్, సంపత్, శ్రీను రైతులు పాల్గొన్నారు.

సమాజాన్ని పట్టిపీడిస్తున్న షుగర్ వ్యాధి

లయన్స్ క్లబ్ అధ్యక్షులు నవీన్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధులలో షుగర్ వ్యాధి ఒకటని లయన్ క్లబ్ అధ్యక్షులు చిత్రాల నవీన్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక యతి రాజారావు స్మారక చిల్డ్రన్స్ పార్క్‌లో నిర్వహించిన ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధులలో షుగర్ వ్యాధి ఒకటని, దీనిని అధిగమించడానికి వ్యాయామం, ప్రతిరోజు ఉదయం నడక, దైవచింతన, ఒత్తిడిని తగ్గించుకోవడం చేసినట్లయితే షుగర్ వ్యాధి నుండి బయటపడవచ్చునని తెలిపారు. డయాబెటిస్ ఉన్న వారు దీనిని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రత్యేకమైన వైద్యులను కలవాల్సిందిగా సూచించారు. సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం, తమకు తోచిన విధంగా సమాజానికి సేవ చేయడమే లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ లక్ష్యమన్నారు. దానికనుగుణంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ తమ్మి రమేష్, కోశాధికారి లయన్ బోనగిరి శంకర్, లయన్ రవీందర్ రెడ్డి, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తిక వనభోజన కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం:

కమ్మసేవా సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. వన బోజనాల కార్యక్రమాన్ని కమ్మ కులస్థులు ఆదివారం మండల కేంద్రంలోని కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడుతూ కమ్మసేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్తీక వనసమారాధనలో వేల మందితో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిం చామన్నారు. సభ్యులందరూ ఐకమత్యంగా ఉండి సేవాభావం కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.





మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర:

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరోసారి మానవత్వం చాటుకున్నారు. ఆదివారం పెద్దవంగర మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వస్తుండగా మార్గమధ్యలో పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామ పరిధిలోని లావుడ్యా తండాకు చెందిన లావుడ్యా ఇస్తారి తన కూతురు కవితతో కలిసి శుభకార్యం నిమిత్తం తన మోపెడ్ పై తొర్రూరు వైపు వెళ్తున్నారు. ఈక్రమంలో కొరిపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలోకి రాగానే కవితకు మూర్ఛ రావడంతో స్పృహ తప్పి పడిపోయింది. దీంతో మోపెడ్ సైతం పడిపోవడంతో ఇరువురికి గాయాలయ్యాయి. ఈసమయంలో అదే రోడ్డుపై వస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి ప్రమాదాన్ని గమనించి, తన వాహనాన్ని ఆపారు. కవితకు ఎర్రబెల్లి సపర్యలు చేసి స్వయంగా 108కు ఫోన్ చేసి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

లోలెవెల్ బ్రిడ్జి తాత్కాలిక పనులు పునరుద్ధరణ..



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం తానంచర్ల రెవెన్యూ పరిధిలోని గంగాభవాన్ని ఆలయ సమీంలో పాలేరు వాగుపై నిర్మించిన లోలెవెల్ వంతెన రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు సీసీ కొట్టుకొని పోయింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి తాత్కాలిక లోలెవెల్ వంతెన మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసిందని కాంగ్రెస్ నాయకులు అజ్మీర శ్రీనివాస్ నాయక్ తెలిపారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు అజ్మీర శ్రీనివాస్, అజ్మీర కిషన్‌ల ఆధ్వర్యంలో మట్టి పోసి సదనం చేశారు. అదేవిధంగా మండలంలోని తాళ్లఊకల్ గ్రామ శివారు పాలేరు వాగుపై నిర్మించి బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం లోలెవెల్ బ్రిడ్జిపై రాకపోకలు కల్పించిన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు పలు గ్రామల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రఘు, రవీందర్, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృత ప్రచారం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై నవంబర్ 26న జిల్లా కేంద్రాలలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడుతున్న దృష్ట్యా ఈకార్యక్రమాన్ని ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలో అమ్మాపురం, గుర్తూరు, ఖానాపురం, మడిపల్లి, కంఠాయపాలెం గ్రామాలలో వివిధ సంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. నవంబర్ 26న మహబూబాబాద్‌లో నిరసన కార్యక్రమానికి రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న, వ్యవసాయ కూలీ సంఘం నాయకులు గుండెల్లి ఎల్లయ్య, బంధు మహేందర్, గణపురం లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు కొత్త వెంకట్‌రెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు యాకూబ్, సీఐటీయూ నాయకులు జమ్ముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సూరయ్య కుటుంబానికి చేయూత

రూ.31,500 ఆర్థికసాయం అందజేత..



నవతెలంగాణ-ఇనుగుర్తి

తామంతా కష్టాల్లో సుఖంలో ఒకొరికొకరు అండగా ఉండే స్నేహితులు డ్రైవర్ వృత్తిలో ఏ ఆపద వచ్చినా అండగా నిలిచే మిత్రుడు తమ మధ్యలో లేడని శోక ధృకృథంతో వారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి సూరయ్య ఇటీవల తమ వృత్తిలో భాగంగా వేములవాడకు కిరాయికి వెళ్లి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న తోటి డ్రైవర్ మిత్రులు కేసముద్రం మండలం టాక్సీ డ్రైవర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సూరయ్య కుటుంబానికి రూ.31,500 ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు చిలుముల మహేష్, ఉపాధ్యక్షుడు పింగిలి సంతోష్, కార్యదర్శి నాగోల్ మీరా, కోశాధికారి నరసయ్య, సభ్యులు చిరుత వెంకటేశ్వర్లు, చాపల మధు, నాగుల్, పాషా, గణేష్, అనిల్, రాజేష్, సన్నీ, అభిలాష్, సంతోష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-తొర్రూరు

తాజాగా జరిగిన మహారాష్ట్ర ఎన్నికలలో మహాయుతి కూటమి తరఫున ప్రచారానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాలలో బిజెపి ఘనవిజయం సాధించిన సందర్భంగా ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వెల్తూరి నగేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు టపాకాలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వెల్తూరి నగేష్ జనసేన పార్టీ ముఖ్య నాయకులు పల్లెర్ల రమేష్, పి.లక్ష్మణ్,పెద్దవంగర మండల అధ్యక్షులు దేశెట్టి వెంకటేష్, తొర్రూరు, పెద్దవంగర మండల నాయకులు శ్రీనివాస్, గాడిపెల్లి సంతోష్, రాజశేఖర్, జిలాని వెంకన్న, రాజేష్, రాజు, సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండు అధిక లోడ్ ఇసుక లారీలు పట్టివేత

మహాదేవపూర్ ఎస్సై కె పవన్‌కుమార్

నవతెలంగాణ-మహాదేవపూర్

అధిక లోడుతో వెళుతున్న 2ఇసుక లారీలను పట్టుకున్నట్టు మహాదేవపూర్ ఎస్సై కె పవన్‌కుమార్ తెలిపారు. తన సిబ్బందితో కుదురుపల్లి క్రాస్ రోడ్ వద్ద శనివారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టారు. పూసుకుపల్లి క్వా రీ నుండి వస్తున్న ఇసుక లారీలను ఆపి వాటి వే బిల్లులను తనిఖీ చేశారు. నిర్దేశించిన బరువు కంటే అధిక ఇసుక కలిగి ఉండడంతో అనుమానం వచ్చి ఆరా తీశారు. పుసుకుపల్లి కాంటా వద్ద ఇసుకతో కూడిన లారీలను తూకం చేయించగా నిర్దేశించిన బరువు కంటే అధిక లోడు ఉన్నట్టు తేలింది. రెండు లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య మృతి బాధాకరం



నవతెలంగాణ - ములుగు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకె అబ్బయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడవడం బాధాకరమని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. ఆదివారం ఆయన మరణ వార్త విని ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1983లో తొలిసారి ఎమ్మెల్యేగా బుర్గం పాడు నియోజకవర్గం నుండి 1994,2009 లో ఇల్లందు ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలం పని చేశారని అన్నారు. ఆయన మృతి తమను కలిచి వేసిందని అన్నారు.

తుదిదశకు మండల 'సర్వే' !



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండలంలో తుది దశకు చేరింది. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 89శాతం పూర్తయింది. దీంతో అధికార యంత్రాంగం డాటా ఎంట్రీపై ద ష్టి సారించింది. ఇందుకు మండల వ్యాప్తంగా 42 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఎంపిక చేసింది. వీరికి కాటారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 22న ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.శిక్షణకు గైహజరైన వారికి కొయ్యూర్ రైతు వేదికలో రెండు రోజుల క్రితం శిక్షణ సూపర్ వైజర్లు ఇచ్చారు.శిక్షణ పొందిన ఆపరేటర్లు, ఎన్యుమరేటర్లు సేకరించిన సర్వే వివరాలు నమోదు చేయనున్నారు. మండల వ్యాప్తంగా 42 డాటా ఎంట్రీ సెంటర్లను గుర్తించిన అధికారులు కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రత్యేక యూజర్ ఐడీలను క్రియేట్ చేశారు. పాస్వర్డ్ ను వారు సొంతంగా క్రియేట్ చేసుకుని ప్రభుత్వ వెబ్సైట్లో వివరాలు నమోదు చేయనున్నారు. ప్రయోగాత్మకంగా శుక్రవారం కొన్ని ఫారాల సమాచారాన్ని నమోదు చేయించారు. ఒక్కో కుటుంబ సమాచారం నమోదు చేసేందుకు ఐదు నిమిషాలు పట్టినట్లు తెలుస్తోంది.సర్వేకు సంబంధించిన సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎంట్రీ చేయాలి. రోజువారీగా ఆపరేటర్ కు ఎన్ని ఫారాలను ఇస్తున్నారు. వాటి సమయం, తేదీ తదితర వివరాలు నమోదు చేసేలా రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్యుమరేటర్ తో పాటు సూపర్ వైజర్లు ఎంట్రీ సమయంలో అందుబాటులో ఉంచుకోవాలి. ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకోవాలి. డాటా ఎంట్రీ ప్రక్రి యను మండల ప్రత్యేకాధికారులు ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలి. సందేహాలుంటే మా ద ష్టికి తేవాలి.పోయిన ఇళ్ల సర్వే ప్రక్రియను ఈ నెల 24లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 6నుంచి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభిం చాల్సి ఉండగా ప్రశ్నావలి పత్రాలు సకాలంలో రాక కొంత ఆలస్యమైంది. 8వతేదీ వరకు హౌస్లిస్టింగ్ ప్రక్రియ చేపట్టిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఈ నెల 9నుంచి క్షేత్రస్థాయిలో సర్వే ప్రారంభించి కేటాయించిన బ్లాక్ లో కుటుంబీకుల సమా చారాన్ని సేకరించారు. మండల వ్యాప్తంగా 9,983 కుటుంబాలున్నట్లు గుర్తించిన అధికారులు వీరి సమాచార సేకరణకు 63 మంది ఎన్యుమరే టర్లను నియమించారు. ఇప్పటివ రకు 89శాతం సర్వే పూర్తియింది.



అరు గ్యారంటీల అమలుతో...

ప్రతిపక్షాల్లో గుబులు

కాంగ్రెస్ పార్టీ మహాముత్తారం మండల నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే ఆరు గ్యారంటీల అమలుతో, ప్రజలు సంతో షంగా ఉండటాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ మహాముత్తారం మండల నాయకులు అన్నారు. ఆదివారం మహా ముత్తారం మండల కేంద్రంలో పార్టీ మహామత్తారం మండల మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజా సంక్షేమం విస్మరించి, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా లక్షల కోట్ల ప్రజా ధనాన్ని ప్రాజెక్టుల పేరిట దోచుకు తిన్నదని ఆరోపించారు. నేడు అధికారం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉండి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అదుపులో పెట్టడానికి విదేశీ వ్యాపార సంస్థలను తెలంగాణ రాష్ట్రానికి రప్పిస్తూ పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నాడని అన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై, మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశి, సహకార సంఘం మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజు నాయక్, మండల జనరల్ సెక్రటరీ మోత్కూరి రవి, మేకల మల్లయ్య అట్టెం రమేష్, మహాముత్తరం గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమళ్ల రాజయ్య, యూత్ టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి ధన్ సింగ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నూకల రవి, మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్, సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..



సామూహిక దీపోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో కార్తీక మాసం ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగించుట నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా ఇవ్వడం జరిగింది. అలాగే పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, ఆలయ అర్చకులు, సిబ్బంది అందజేశారు.



కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు మక్కెన కార్తీక్ తండ్రి ఆదివారం మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల నాయకులు గడ్డం కొమురయ్య, కామిడి రత్నాకర్ రెడ్డి, గుండెపురెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, బోట్ల రవి, గజ్జి రవి, కిరణ్,బండి రాజు, రవీందర్ రెడ్డి, గ్రామశాఖ నాయకులు తదితరులు ఉన్నారు.

నిధులు కేటాయించినందుకు మంత్రికి ధన్యవాదాలు : గుడాల శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని చిన్నకాళేశ్వరం అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మాజీ జెడ్పిటిసి భర్త, ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం, కాటారం మహదేవపూర్ మూడు మండలాలకు సుమారు 35వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.571 కోట్లు నిధులు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేశారు.



ఉచిత వైద్య శిబిరానికి పోటెత్తిన ప్రజలు

- లక్ష్మణ్‌బాబుకు ప్రజల ధన్యవాదాలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని శంకర్‌రాజుపల్లి గ్రామంలోఆదివారం ప్రభుత్వ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 30 మంది వైద్యులతో మెగా వైద్య శిబిరం ఏర్పాటు కాగా రోటరీ క్లబ్ సభ్యులు, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి కలిసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి వారి అనారోగ్య సమస్యలకు చికిత్సలు పొందాలన్నారు. అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే చికిత్సలు పొందాలని నిర్లక్ష్యం చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. మారుమూల గ్రామాల ప్రజలకు మరింత వైద్యం చేరువ అయ్యేందుకు నా వంతు కృషి చేస్తానన్నారు. ఆయాగ్రామాల నుండి సుమారు 3000మంది శిబిరానికి రాగాఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. దీంతో ప్రజలు లక్ష్మణ్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా సేవ చేయడం అదృష్టం : మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

ప్రజాసేవ చేయడం అదృష్టమని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. లక్ష్మీ నరసింహారావు ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎంతోమంది ఆసుపత్రికి వెళ్తే తన వంతు సాయం చేస్తూ అండగా నిలుస్తున్నాడన్నారు. రోటరీ క్లబ్ వైద్యులు తరలివచ్చి ఉచితంగా సేవలు చేయడం ఈ ప్రాంతంలోని ప్రజల అదృష్టం అన్నారు. అవసరమైన శస్త్ర చికిత్సలు తక్కువ ఖర్చుతో కూడా చేయడానికి ఇక్కడికి వచ్చిన ఆసుపత్రి వైద్యులు సానుకూలంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు శారు ప్రభాకర్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ కాకులమర్రి ప్రవీణ్ కుమార్, రోటరీ సభ్యులు ప్రదీప్ రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదా సు సునీల్ కుమార్ , వలి బాబా, మల్లారెడ్డి, తాడూరి రఘు, మందుల షాపుల అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, కంటి ప్రముఖ వైద్య నిపుణులు శరత్, వైద్యులు విజయ్ కుమార్, నరేష్, సతీష్, ప్రసాద్ , సుదాకర్, రాజేశ్వర్ రెడ్డి ఉత్తమ్ ప్రవీణ్, ఏ మంత్ రెడ్డి, లక్ష్మణ్, దివ్య ధాత్రి, శ్రీపాల్, చరణ్, ప్రతీక్ రెడ్డి నేహా, ప్రశాంతి మోహన్ ,ఉదయ్ భాస్కర్ రెడ్డి, పదిన పృథ్వి, అర్చన, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.



మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగ జ్యోతి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఇందులో భాగంగా ములుగు గ్రామంలో కనకం సాంబయ్య, పొట్లాపూర్ గ్రామానికి చెందిన పెండకట్ల రాజ్ కుమార్, చింత కుంట గ్రామానికి చెందిన పోరిక చెంచు లక్ష్మి, ఇంచర్ల గ్రామానికి చెందిన నూనె లక్ష్మి, మాధాసు మొగిలి ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో పోట్లాపూర్ మాజీ సర్పంచ్ అంకిరెడ్డి తల్లి కోటమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆస్పత్రిలో పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మురళి, ఆదిరెడ్డి, స్వరూప, మూరే రాజయ్య, రాంబాబు, శ్రీనివాస్, కోటి, ఉమారెడ్డి, మహేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



సర్వే డేటా ఎంట్రీపై జిల్లా కలెక్టర్‌లతో మంత్రి బట్టి వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి ఆదివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కలెక్టరేట్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని భట్టి విక్రమార్క తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకున్నదని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని సూచించారు. తదితర అంశాలపై వివరించి పలు సూచనలు చేశారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొం దించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 97వేల552 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 23 నాటికి మొత్తం ఇండ్ల సర్వే 100శాతం పూర్తయిందని తెలిపారు. డాటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన ఆపరేటర్లను గుర్తించామని, పక్కాగా డేటా ఎంట్రీ నమోదు చేస్తున్నామని తెలిపారు.



నేతకానీల హక్కుల కోసం ఉద్యమించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు కె చిన్నికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లయ్య

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

నేతకానిలు వారి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కావిరి చిన్ని కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య పిలుపునిచ్చారు. మండలంలోని రోహిర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం మండల అధ్యక్షుడు ఆకుదారి గంగాధర్ అధ్యక్షతన నేతకానిల సంఘ సమావేశం జరిగింది. వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నేతకానిలు అట్టడుగు వర్గంలో జీవిస్తూ రేక్కాడితే గాని డొక్కాడనిపరిస్థితిలో ఉన్నారని తెలిపారు. పోడు భూముల పై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఐటీడీఏ ద్వారా వారికి ఎలాంటి ఉపాధి కలగడం లేదన్నారు. ఐదు శాతం విద్య, ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అనంతరం రాష్ట్ర నాయకుడు కావేరి అర్జున్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్ నామినేటెడ్ పదవులు కల్పించాలని అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా అవకాశం కల్పించాలని, ఆత్మ చైర్మన్ పోస్టును నేతకాని కులస్తులకు ఇవ్వాలని తెలిపారు. నేతకానిలను ఏబిసిడి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరసింహారావు, వెంకటయ్య, మీడియా ఇన్చార్జి జారి మూగన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం సంపత్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు కొండగొర్ల తిరుపతి, జిల్లా నాయకులు రామయ్య తదితరులు పాల్గొన్నారు.



డిసెంబర్ 26న శతిజయంతి ఉత్సవాలు

- సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు

నవతెలంగాణ - ములుగు

భారత కమ్యూనిస్ట్ పార్టీ శతిజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలనీ సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో మండల కార్యదర్శి ఎండి అంజాద్ పాషా అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో మల్లిఖార్జునరావు మాట్లాడారు. డిసెంబర్ 26వ తేదీన జరిగే 100 సంవత్సరాల సిపిఐ ఆవిర్భావ దినోత్సవాలను వాడ వాడలా శతజయంతి ఉత్సవాల పేరుతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. ములుగు మండలం లోని బొగ్గుల వాగు పై డ్యామ్ నిర్మిస్తే అనేక గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు,వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య, జిల్లా సమితి సభ్యులు ఇంజం కొమురయ్య, జక్కుల అయిలయ్య, నాయకులు బోడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తాం...

- ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం పర్వతరెడ్డి

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్యాచరణ ప్రకటిస్తామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాడుగుల పర్వత రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టియు భవనంలో ఎస్టీయూ ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇచ్చిన అనేక హామీలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన డీఏలు ప్రకటించాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు పరచాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 1 జూలై 2023 నుండి నూతన పే స్కేల్ వర్తింపజేయాలని కోరారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గిరిజన ఆవాసంలో ఒక గిరిజన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇతర అన్ని సమస్యలను పరిష్కరించి ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారావు, హెడ్ క్వార్టర్ సెక్రటరీ పోల్ రెడ్డి, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలి

- అంబేద్కర్ యువజన సంఘం

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహన్ని ఈనెల 26 న మంత్రి సీతక్క ఆవిష్కరించనున్న నేపథ్యంలో మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు చెట్టుపల్లి వెంకన్న, ఎల్పీ ముత్యాలు పగిడిపల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ కొందరి వారు కాదని అందరి వాడని అన్నారు.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి ధనసరి సీతక్క, రాష్ట్ర అటవీ ఉత్పత్తుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య హాజరవుతున్నారని తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు, అభ్యుదయవాదులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజమళ్ళ సుకుమార్, మురుకుట్ల నరేందర్, నాగేంద్రబాబు, ప్రజా సంఘాల నాయకులు ఆదినారాయణ పాల్గొన్నారు.

డిసెంబర్ 1న మాలల సింహగర్జన

- హలోమాల-చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో మాలల సింహగర్జనను విజయవంతం చేద్దామని కోరుతూ మాలల సింహ గర్జన హలోమాల-చలో హైదరాబాద్ పోస్టర్‌ను జిల్లా కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. మాలల ఐక్యవేదిక ములుగు జిల్లా కో-కన్వీనర్ గుండాల రఘు పాల్గొని మాట్లాడుతూ మాలల అస్తిత్వం,ఆత్మగౌరవం కోసం మాలలను ఐక్యం చేయడం కోసం ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 30లక్షల మంది మాలలు ఈ సభకు తరలివస్తున్నారని అన్నారు. ములుగు జిల్లాలోని 9 మండలాలకు పోస్టర్లు, కరపత్రలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మాదరి జనార్ధన్ ,బట్టు రాజ బాబు, కుక్కల నారాయణ,పత్రి కిరణ్,కణతల నాగేశ్వరరావు, దానుక నరసింహారావు, పుర్రి సమ్మయ్య, మాదరి రాంబాబు, కాళ్ళ రామక ష?, ల్యాడ సుదర్శన్,మంచాల నరేందర్, మాలల ఐక్యవేదిక గౌరవ సలహాదారులు గుల్లగట్టు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

కాటాపూర్ విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణిస్తుండటం హర్షనీయం

ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్

నవతెలంగాణ -తాడ్వాయి





విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణిస్తుండటం హర్షణీయమని ప్రముఖులు, విద్యావేత్త కాటాపూర్ ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్, మిగతా ఉపాధ్యాయ బృందం పేర్కొంది. కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో డాన్స్ పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఆరవ తరగతి విద్యార్థిని రాసూరి సృజన పాల్గొని ప్రతిభ కనబర్చింది. మండల స్థాయి నృత్య పోటీల్లో కూడా పాల్గొని అబ్బాయిలతో పోటీపడి రాణించడం హర్షించదగ్గ విషయం. రాచూరి సంజీవ- అపర్ణ పేద దంపతుల కూతురు సృజన నృత్య రంగంలో రాణిస్తున్నారు. ప్రభుత్వం నుండి ప్రోత్సాహం ఉంటే భవిష్యత్‌లో నృత్య కళా రంగంలో రాణిస్తుంది. ఆదివారం సృజనకు బహుమతులు అందజేసి సన్మా నించి అభినందించారు. ఈ సందర్భంగా పధానోపాధ్యాయులు సుధాకర్ మా ట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు వివిధ కళల్లో రాణించాలని అన్నారు.